విలేఖరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)

పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు

ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 37 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 22 బుధవారం మే 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE -37 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 22 WEDNESDAY MAY 2024 | PAGES : 8 | Rs :2-00

# రత్న భాండాగారంపై మోదీ వ్యాఖ్యలు.. ధ్వజమెత్తిన స్టాలిన్



చెన్నై: ఒడిశాలోని పూరీ జగన్నాథ స్వామి ఆలయంలో ఉన్న రత్న భాండాగారం తాళం చెవులు కనిపించడం లేదని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కే స్టాలిన్ స్పందించారు.అవి ఒడిశా నుంచి తమిళనాడుకు చేరుకున్నాయని ప్రధాని ఆరోపించడంపై మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తమిళ ప్రజలను అవమానించేందుకే మోదీ ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు."ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో పర్యటించిన మోదీ.. ఓట్ల కోసం తమిళనాడు ప్రజలను పొగిడారు. కానీ, రత్న భాండాగారం తాళం చెవులు తమిళనాడుకు చేరుకున్నాయని తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ఆ భగవంతుడితో సహా తమిళ ప్రజలను కించపరిచేలా ఉన్నాయి. ఆయన ద్వంద్వవైఖరి ప్రదర్శిస్తున్నారు. కేవలం ఓట్లు పొందేందుకు ప్రధాని ఆరోపణలు చేస్తున్నారు. ఆయన వైఖరిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు" స్టాలిన్ పేర్కొన్నారు.


**ఆ వైఖరి మానుకోవాలి**

"ఆలయంలోని నిధిని తస్కరించారని తమిళ ప్రజలను ఉద్దేశిస్తూ ప్రధాని ఎలా మాట్లాడతారు? ఆయన వ్యాఖ్యలతో తమిళనాడును అవమానిస్తున్నారు. దేశ నాయకుడంటే రాష్ట్ర ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించేందుకు ప్రయత్నించాలి. కానీ, ప్రధాని మాత్రం తన ద్వేషపూరిత ప్రసంగాలతో శతృత్వాన్ని సృష్టించాలని చూస్తున్నారు. అసలు ఆయనకు తమిళులపై ఇంత ద్వేషం ఎందుకు? ఇకనైనా ఓట్ల కోసం రాష్ట్ర ప్రజలను కించపరచడం ఆయన మానుకోవాలి" అని అన్నారు.

**దేశ ప్రజలే నా వారసులు - విపక్షాలపై మండిపడ్డ మోదీ**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల ఒడిశాలో పర్యటించిన ప్రధాని మోదీ.. బీజేడీ ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వ హయాంలో జగన్నాథుడి ఆలయం సురక్షితంగా లేదని.. గత ఆరేళ్ల నుంచి రత్న భాండాగారం తాళం చెవులు కనిపించడం లేదంటూ విమర్శించారు. తాజాగా ఈ వ్యాఖ్యలపై స్పందించిన స్టాలిన్.. ప్రధానిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# శత్రువు ప్రశంసించిన నేతకు అధికారమా..: రాజ్‌నాథ్ సింగ్



రాంచీ: శత్రువు మెప్పు పొందుతోన్న నేతను ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలా? అంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విరుచుకుపడ్డారు. పుల్వామా, ఉరీ దాడుల వెనక పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తం ఉందని ఆ దేశ మాజీమంత్రి ఫవాద్ హుస్సేన్ గతంలో వెల్లడించారని, ఇప్పుడాయన రాహుల్ ను ప్రశంసిస్తున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఝూర?ండ్‌లోని బొకారోలో నిర్వహించిన ప్రచార సభలో రాజ్‌నాథ్ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో భాగమేనని స్పష్టం చేశారు."ఫవాద్ హుస్సేన్ ప్రధాని మోదీని పొగడలేదు. కానీ, రాహుల్‌పై ప్రశంసలు కురిపిస్తున్నాడు. శత్రువు మన్నన పొందిన ఆ నేతను ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలా? అలాంటి వ్యక్తిని గౌరవించాలా? వారు దేశాన్ని ఏ దిశగా తీసుకెళ్లాలనుకుంటున్నారు?" అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని మారుస్తుందని భాజపాపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని.. కానీ, కాంగ్రెస్ హయాంలో 90 సార్లు ప్రభుత్వాలు కూలిపోయాయని ఆరోపించారు. జేఎంఎం పాలనలో ఝూర?ండ్‌లో అవినీతి తార స్థాయికి చేరుకుందని, మునుపటి సీఎం ప్రమేయం లేకుండా అది సాధ్యం కాదని హేమంత్ సోరెన్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు.

# ఆ ముగ్గురి కనుసన్నల్లోనే దాడులు: మాజీ ఎంపీ కనకమేడల



దిల్లీ: గతంలో మాచర్లలో నడిరోడ్డుపై తెదేపా కార్యకర్త గొంతుకోసి చంపారని తెదేపా సీనియర్ నేత కనకమేడల రవీంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందే 100 హింసాత్మక ఘటనలు జరిగాయని మండిపడ్డారు.గత రెండేళ్లుగా మాచర్లలో వైకాపా హింస కొనసాగుతున్నా.. పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తప్పనిసరి కేసులు నమోదు చేయాల్సి వస్తే నామమాత్రపు కేసులు పెట్టారని ఆక్షేపించారు. సీఎస్ జవహర్‌రెడ్డి, అప్పటి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఇంటెలిజెన్స్ అధికారి సీతారామాంజనేయులు కనుసన్నల్లో దాడులు జరిగాయన్నారు. సిట్ లోతుగా దర్యాప్తు చేసి అసలు కుట్రదారులను బయటపెట్టి కటకటాల్లోకి పంపాలని కనక మేడల డిమాండ్ చేశారు.

# చైనా ఆక్రమిస్తే.. కిల్ స్విచ్ ఆన్ అవుతుంది: సెమీకండెక్టర్ తయారీ సంస్థల ప్లాన్..!

న్యూఢిల్లీ : తైవాన్‌ను బలప్రయోగం ద్వారా దక్కించుకొని.. చిప్ పరిశ్రమను ఏలాలన్న చైనా కలను భగ్నం చేసేందుకు టెక్ కంపెనీలు ప్లాన్ చేశాయి.ఒకవేళ బీజింగ్ తన సైనిక బలంతో దురాక్రమణ చేస్తే.. ప్రపంచంలోనే అత్యాధునిక చిప్ తయారీ యంత్రాలు డిజేబులైపోయేలా ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వంలోని ఇద్దరు అధికారులు చెప్పినట్లు బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనంలో పేర్కొంది.కొన్నాళ్ల క్రితం అమెరికా ప్రభుత్వం డచ్, తైవాన్ టెక్ సంస్థలతో సమావేశమైంది. ఒకవేళ తైవాన్‌పై చైనా ఆక్రమణ చేపడితే పరిస్థితి ఏమిటని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి డచ్‌కు చెందిన ఏఎస్ఎంఎల్ అధికారులు సమాధానమిస్తూ.. మా ప్రభుత్వం ఎప్పుడైతే ఈ ముప్పుపై మమ్మల్ని సంప్రదిస్తుందో.. తక్షణమే ఆ యంత్రాలను రిమోట్ విధానంలో డిజేబుల్ చేసేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటికే నెదర్లాండ్స్ ప్రభుత్వం ఈ దిశగా కొంత కసరత్తు కూడా చేసినట్లు వెల్లడించారు. మరోవైపు ఈ అంశంపై బహిరంగంగా మాట్లాడేందుకు ఏఎస్ఎంఎల్, టీఎస్ఎంసీ, డచ్ వాణిజ్య మంత్రిత్వశాఖ, శ్వేతసౌధం ప్రతినిధి ఇష్టపడలేదు. ప్రపంచంలో చిప్‌ల తయారీకి వాడే ఏఎస్ఎంఎల్‌కు చెందిన ఎక్స్‌ట్రీమ్ అల్ట్రావైలెట్ మిషిన్లను ఈయూవీలుగా పేర్కొంటారు. దాదాపు 200 మిలియన్ డాలర్ల ఖరీదుతో.. ఒక బస్సు సైజులో ఉండే ఈ యంత్రాలకు తరచూ సర్వీసింగ్‌లు, అప్‌డేట్లు తయారీ



కంపెనీ నుంచి వెళుతుండాలి. ఇలాంటి సందర్భాల్లో కంపెనీ దానిని రిమోట్ స్విచ్ సాయంతో నిలిపివేసే అవకాశం ఉంది.ఇప్పటికే అమెరికా కోరిక మేరకు చైనాకు అత్యాధునిక చిప్ తయారీ యంత్రాలు ఇవ్వకూడదని ఏఎస్ఎంఎల్ నిర్ణయించింది. వాషింగ్టన్ ఒత్తిడి మేరకు డచ్ ప్రభుత్వం ఈ ఏడాదే నిర్ణయం తీసుకొంది. దీంతోపాటు ఇప్పటికే స్వీకరించిన ఆర్డర్లలో కూడా కోత విధించింది. ఈ నిర్ణయంతో దాదాపు 15 శాతం విక్రయాలు తగ్గే అవకాశం ఉందని ఆ కంపెనీ అంచనా వేసుకొంది.ఏఎస్ఎంఎల్ యంత్రాలకు తరచూ స్పేర్‌పార్టులు మారుస్తూ, మెయింటెనెన్స్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రత్యేకంగా తయారుచేసిన దుస్తులు, పరికరాలు వినియోగించాలి. ఇవి కూడా హాలెండ్ నుంచే రావాల్సి ఉంటుంది. చైనా ఆక్రమణ వేళ ఇటువంటి సేవలు కూడా నిలిచిపోయే అవకాశం ఉంది.మరోవైపు చైనా గతేడాది అమెరికాకు భారీగానే షాకిచ్చింది. యాపిల్ ఫోన్లలో వినియోగించే అత్యాధునిక చిప్స్‌ను పాత మోడల్ ఏఎస్ఎంఎల్ యంత్రాలు, అమెరికా నుంచి దిగుమతి చేసుకొన్న కొన్ని టూల్స్ వాడి తయారుచేసింది. ఇక హువావే నేతృత్వంలో ఆ దేశం చిప్స్ తయారీలో స్వయంసమృద్ధి సాధించడంపై దృష్టిపెట్టింది. ఈ దిశగా ముందడుగు కూడా వేసింది.గతేడాది సెప్టెంబర్‌లో టీఎస్ఎంసీ అధిపతి మార్క్ ల్యూ మాట్లాడుతూ కంపెనీ చిప్ మేకింగ్ యంత్రాలు పనిచేయకుండా చేసేందుకు ఒక మార్గాన్ని సిద్ధం చేశామన్నారు. టీఎస్ఎంసీని ఎవరూ బలవంతంగా నియంత్రించలేరని వ్యాఖ్యానించడం అమెరికా ప్లాన్‌కు అడ్డం పడుతోంది.గతేడాది చైనాకు చిప్ తయారీ యంత్రాల ఎగుమతి ఆపేస్తున్నట్లు డచ్ ప్రకటించింది. జాతీయ భద్రతను దృష్టిలోపెట్టుకొని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఆ ప్రభుత్వం వెల్లడించింది. వీటిల్లో అత్యంత కీలకమైన ఏఎస్ఎంఎల్ సంస్థ అభివృద్ధి చేసిన చిప్ టెక్నాలజీ కూడా ఉంది. ప్రపంచ చిప్స్ తయారీ విభాగంలో ఏఎస్ఎంఎల్ ముఖ్యమైన సంస్థ. దీంతో ఫోన్ల నుంచి ఆయుధాల వరకు ఉపయోగించే సెమీకండక్టర్ల తయారీలో ముఖ్యమైన దశలపై దీని ప్రభావం తీవ్రంగాఉంది.

# ఏపీ ఎన్నికల్లో విజయంపై వైసీపీ లెక్క ఇలా- టీడీపీ లెక్క అలా..!



అమరావతి: ఏపీలో తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయంపై అధికార, విపక్ష పార్టీలు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. జూన్ 4న వెలువడే ఫలితాల్లో తాము విజయఢంకా మోగించడం ఖాయమని చెప్పుకుంటున్నారు.అయితే వీరి ధీమా వెనుక గల కారణమేంటన్న అనుమానం వారికి ఓట్లేసిన, వేయని ఓటర్లలోనూ కలుగుతోంది. దీనికి కారణం రాష్ట్రంలో ఫలితాలపై వ్యక్తమవుతున్న మిశ్రమ అంచనాలే.ఏపీలో వైసీపీ గతంలో సాధించిన 151 సీట్లకు పైగా గెలిచి దేశమంతా తమవైపు తిరిగి చూసేలా చేస్తుందని సీఎం జగన్ ఇప్పటికే ప్రకటించారు. అయితే వైసీపీలో అంతర్గతంగా నేతల మధ్య జరుగుతున్న చర్చను బట్టి చూస్తుంటే కనీసం 120 సీట్లు గెల్చుకోవడం ఖాయమనే మాట వినిపిస్తోంది. అటు కూటమి నేతలను కదిపితే కనీసం 100-115 సీట్లు ఖాయమంటున్నారు. గాలి బాగా వీస్తే ఈ సంఖ్య 140 వరకూ వెళ్తుందని చెప్తున్నారు.అయితే వైసీపీ లెక్కను ఓసారి చూస్తే.. రాయలసీమలో గతంలో 49 సీట్లు గెల్చుకుని దాదాపు క్లీన్ స్వీప్ చేసిన వైసీపీ.. ఈసారి కూడా దానికి కాస్త అటు ఇటుగా అంటే 35-40 సీట్లు గెల్చుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కోస్తాంధ్రలో ప్రతీ జిల్లాల్లోనూ నామమాత్రపు సీట్లు లభించినా 9 ఉమ్మడి జిల్లాల్లో 40-50 సీట్లు ఖాయమని అంచనా వేస్తున్నారు. దీంతో మరోసారి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు కూటమి అంచనాలను ఓసారి గమనిస్తే .. రాయలసీమలో వైసీపీకి 25-30 సీట్లు వస్తాయని, మరో 20 సీట్లు తాము కైవసం చేసుకోవడం ఖాయమని భావిస్తున్నారు. అలాగే కోస్తాంధ్రలో జనసేనతో పొత్తు కారణంగా టీడీపీ, బీజేపీ కలిపి ఏకపక్షంగా పలు జిల్లాల్ని స్వీప్ చేయడం ఖాయమని లెక్కలేసుకుంటున్నారు. కోస్తాంధ్రలోనే తమకు మ్యాజిక్ మార్కుకు అవసరమైన మెజార్టీ సీట్లు వచ్చేస్తాయని కూటమి పార్టీల నేతల అంచనా. అప్పుడు రాయలసీమ సీట్లను కూడా కలుపుకుంటే భారీ మెజార్టీ ఖాయమంటున్నారు.

# జగన్ కోసం చట్టాన్ని అతిక్రమిస్తే జైలు పాలయ్యేది అధికారులే: బొండా ఉమ

అమరావతి: సీఎం జగన్ కోసం చట్టాన్ని అతిక్రమిస్తే జైలు పాలయ్యేది అధికారులేనని తెదేపా నేత బొండా ఉమ హెచ్చరించారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."సిట్ నివేదికను డీజీపీ వెంటనే బయటపెట్టాలి. తెదేపా నేతలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి. రాష్ట్రంలో రక్తపాతం సృష్టించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పిన్నెల్లి సోదరులు, భూమన కరుణాకర్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చెవిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి. సస్పెండ్ అయిన అధికారుల కాల్ డేటాను బయటకు తీయాలి. అరాచకం సృష్టించిన నేతల కాల్ డేటాను బయటకు తీసి అరెస్టు చేయాలి. వైకాపా నేతల ఇళ్లలో బాంబులు, వేట కొడవళ్లు దొరికినా కేసులు నమోదు చేయకపోవడం దారుణం. ఆ పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి" అని బొండా ఉమ డిమాండ్ చేశారు.

# జూన్ 4న గెలిచే పార్టీ ఏదో వెల్లడించిన పెద్దిరెడ్డి



అమరావతి: ఆధ్యాత్మిక నగరి తిరుపతి.. భక్తులతో పోటెత్తుతోంది. తాతయ్యగుంట గంగమ్మ జాతరను దర్శించుకోవడానికి వచ్చే భక్తులతో కిటకిటలాడుతోంది.ఈ తెల్లవారు జాము నుంచే వేలాదిమంది గంగమ్మను దర్శించుకుంటోన్నారు. తమ మొక్కులను చెల్లించుకుంటోన్నారు. ప్రతి సంవత్సరం మే నెలలో తాతయ్యగుంట గంగమ్మ తల్లికి జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోన్న విషయం తెలిసిందే. 900 సంవత్సరాల చరిత్ర ఉన్న జాతర ఇది. గంగమ్మతల్లిని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి చెల్లెలిగా, తిరుపతి గ్రామదేవతగా పూజిస్తారు భక్తులు.ప్రతి సంవత్సరం జాతర సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం పుట్టింటి సారెను పంపిస్తుంటుంది. జాతర నాలుగవ రోజున శ్రీవారి తరఫున టీటీడీ అధికారులు, అర్చకులు ఈ సారెను తీసుకొస్తారు. పసుపు కుంకుమ, శేషవస్త్రాలు, కొత్త గంప, చేట, ఇతర వస్తువులను ఊరేగింపుగా తెచ్చి పుట్టింటి సారెగా అందజేస్తారు.నేడు తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. వారం రోజుల పాటు కొనసాగుతుంది. ఈ వారం రోజుల పాటు భక్తులు విచిత్ర వేషధారణతో జాతరలో పాల్గొంటారు. అమ్మవారికి కోళ్లు, గొర్రెలు, మేకపోతులను బలి ఇచ్చి, తమ మొక్కులను చెల్లించుకుంటారు.జాతర ప్రారంభమైన సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. గంగమ్మ తల్లికి పట్టు చీరెను సమర్పించారు. ఇది ఆయన వ్యక్తిగత కార్యక్రమం. ఆలయానికి వచ్చిన పెద్దిరెడ్డికి కమిటీ ప్రతినిధులు సాదరంగా స్వాగతం పలికారు. తనవెంట తీసుకొచ్చిన పట్టుచీరె, ఇతర పూజా వస్తువులను అమ్మవారికి సమర్పించారు.అనంతరం పెద్దిరెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ అధికారంలోకి రావడం ఖాయమైందని అన్నారు. జూన్ 4వ తేదీ.. తెలుగుదేశం పార్టీ రాజకీయంగా భూస్థాపితం అవుతుందని చెప్పారు. కుప్పంలో కూడా తమ పార్టీ జెండా ఎగురడం ఖాయమైందని పేర్కొన్నారు. అక్కడ పోటీ చేసిన చంద్రబాబు నాయుడు ఓడిపోతున్నాడని జోస్యం చెప్పారు.విశాఖపట్నం లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకా రం చేస్తారని పెద్దిరెడ్డి అన్నారు. జూన్ 9వ తేదీన ప్రమాణ స్వీకారం ఉండొచ్చిన పేర్కొన్నారు. వైఎస్ జగన్ పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా, సర్వతోముఖాభివృద్ధి చెందేలా చూడాలని గంగమ్మ తల్లిని కోరుకున్నట్లు వివరించారు. అంతకుముందు- తిరుపతి వైఎస్ఆర్సీపీ అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి.. గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అక్కడి సౌకర్యాల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వయంగా వారికి భోజనాన్ని వడ్డించారు.

# నా కుటుంబాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారు



దిల్లీ: ఆప్ నేతలు తన వ్యక్తిగత వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఆప్ ఎంపీ స్వాతి మాలీవాల్ ఆరోపించారు. దీని వల్ల తన కుటుంబానికి ప్రమాదముందన్నారు.తనపై జరిగిన దాడి విషయంలో విచారణ జరుగుతున్న సమయంలో ఆప్ నేతలు తన వ్యక్తిగత వివరాలైన వాహన నెంబర్లు మొదలైన వాటిని లీక్ చేయడాన్ని ప్రశ్నించారు.ఎక్స్ వేదికగా మాట్లాడుతూ"నేను అవినీతికి పాల్పడినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని దిల్లీ మంత్రులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. భాజపా సూచనల మేరకే చేశానని పుకార్లు సృష్టిస్తున్నారు. 2016లో నా మీద నమోదైన కేసుకు వ్యతిరేకంగా న్యాయబద్ధంగా పోరాటం చేశాను. కోర్టు అది తప్పుడు కేసని కొట్టేసింది. ఆ సమయంలో ఆప్ నేతలు నన్ను లేడీ సింగం అని పొగిడారు. వారికి నేనిప్పుడు భాజపా ఏజెంట్‌గా కనిపిస్తున్నానా?" అని ఆప్ వర్గాలను నిలదీశారు. దిల్లీ మంత్రులు అధికార మత్తులో ఉన్నారని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందన్నారు. వారు చెప్పే ప్రతి అబద్ధానికి కోర్టుకు లాగుతానని హెచ్చరించారు. నిజం మాట్లాడినందుకు పార్టీ మొత్తం తనపై ట్రోల్ చేస్తోందన్నారు. పార్టీలోని ప్రతి ఒక్కరినీ పిలిచి తన వ్యక్తిగత వీడియోలు ఉంటే పంపమని చెబుతూ, వాటిని లీక్ చేస్తున్నారని విమర్శించారు.

# పండ్ల తోటల పెంపకంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## పండ్ల తోటలతో అధిక లాభాలు



రాయల్ జర్నలిజం,రామసముద్రం.మే 21 : రామసముద్రం మండలంలోఉపాధి హామీ పథకం కింద పండ్లతోటల పెంపకం,పశుగ్రాసం పెంపకం వంటి పనులు చేపట్టి రైతులకు కూలి పనిదినాలతో పాటు ఆర్థికాభివృద్ధి కి కృషి చేయాలని కలికిరి ఏ పి డి నందకుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచించారు. మండలం లో ని కె సి పల్లె,కురపల్లె లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనుల ఆర్డర్ మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం కూలీలు, మేట్లు, ఫీల్డ్ సిబ్బంది తో వివిధ పనులపై సమీక్షా నిర్వహించారు.కూలీల పని దినాలు పెంచాలని,ఈ ఏడాదికి నిర్దేశించిన పనులు పూర్తి కోసం ముమ్మరంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ గౌరీశంకర్, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# "నేటి నుంచి వేరుశెనగ విత్తనాలకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

## వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్



రామసముద్రం.మే 20 రాయల్ జర్నలిజం ప్రతినిధి: నేటి నుంచి మండలంలో వేరుశెనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్ రైతులు చేసుకోవాలని వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో వేరుశెనగ,జనుము విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్ చేస్తామని. ఇందుకోసం రైతులు వారి పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డ్, ఓ టి పి కోసం ఫోన్ తీసుకొని బయోమెట్రిక్ వేసి విత్తనాల డబ్బు ముందుగానే చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.మండలంకు వేరుశనగ 1840 క్వింటాళ్లు కేటాయించారు. సబ్సిడీ పోను 30 కేజీల బస్తా ధర రూ.1710/-. జనుము మండలంకు 120 క్వింటాళ్లు కేటాయించారు.సబ్సిడీ పోను 10 కేజీల బస్తా ధర రూ.440/-. విత్తనాలు ముందుగా డబ్బు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే ఇస్తామన్నారు.రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తరువాత ప్రభుత్వం నిర్ణయించి తేదీల్లో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.వేరుశనగ క్వింటాలుకుపూర్తి ధర : 9,500/-సబ్సిడీ : 3,800/-రైతు వాటా : 1,710/-30 కేజీల బస్తా ధర : 1,710/-ప్రతి ఒక్కరైతు వినియోగించు కోవాలని మోహన్ కుమార్ తెలిపారు.

# రాజకీయాలలో గెలుపోటములు సహజం, ప్రజలు సంయమనంతో వ్యవహరించాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల ) మే 21 : జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ చీరాల 1టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీ వకుల్ జిందాల్ మార్గదర్శకంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిష్పక్షపాతంగా, నిబద్ధతతో విధులు నిర్వహిస్తుందన్నారు. చీరాల నియోజకవర్గం పరిధిలో ఎన్నికల రోజు, తదనంతరం చోటుచేసుకున్న ఘర్షణలు, వివాదాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వాటిని నిష్పక్షపాతంగా విచారించి ఘర్షణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, విద్వేషాలు రెచ్చగొడుతూ, ఘర్షణలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని, వారు ఎంతటి వారైనా సరే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జూన్ 4న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ సమయంలో, తదుపరి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమస్యాత్మక ప్రాంతాలలో, గ్రామాలలో ఇప్పటికే పోలీస్ పికెట్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. రౌడీలను, పాత నేరస్తులను, ఘర్షణలకు పాల్పడానికి అవకాశం ఉన్న వారిని ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ రోజున జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 144 సి.ఆర్.పి.సి, సెక్షన్ 30 ఏపీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుంది, కనుక గెలుపొందిన అభ్యర్థులు ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి అనుమతి లేదన్నారు, బాణాసంచా కాల్చరాదని, ఇప్పటికే బాణాసంచా విక్రయించరాదని బాణాసంచా తయారీ దారులకు, బాణాసంచా నిలువ ఉంచే గూడెం యజమానులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలోని పెట్రోల్ బంకులలో ఎవరూ కూడా పెట్రోల్, డీజిల్ లూజ్ లో విక్రయించరాదని, పెట్రోల్ బంకులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమేనని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి నడుచుకోవాలని, ప్రజలు కూడా సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. ఎవరైనా ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, కవ్వింపులకు పాల్పడిన, ఘర్షణలకు, గొడవలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చీరాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ పి.శేషగిరిరావు, చీరాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ కె.సోమశేఖర్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: ఎస్.పి వాకుల్ జిందాల్



రాయల్ జర్నలిజం (బాపట్ల ) మే 21 : ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి జిల్లాలో ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ నిమిత్తం తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లు, జిల్లా ప్రజలు, వివిధ పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలు అనుసరించవలసిన ఎన్నికల నియమావళి గురించి ఆయన వివరించారు. జూన్ 4 న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ నిమిత్తం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో, చుట్టు పక్కల ప్రాంతాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి జిల్లాలో ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సమస్యాత్మక గ్రామాలలో, ముఖ్యమైన ప్రదేశాలలో, ప్రధాన కూడళ్లలో పోలీస్ బలగాలతో పికెట్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్, సెక్షన్ 144 సీఆర్పీసీ, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున, ఏ ప్రాంతంలో కూడా నలుగురు కన్నా ఎక్కువ మంది ఒక చోట గుమికూడి ఉండరాదని, బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పెట్రోల్ బంక్ లలో పెట్రోల్, డీజిల్ లను వాహనాలలో మాత్రమే నింపాలని, విడిగా బాటిల్స్ లో పొయ్యరాదని, ఏ పెట్రోల్ బంక్ వారు అయిన నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీ ల అభ్యర్థులు / కార్యకర్తలు బాణాసంచా కాల్చుడానికి అనుమతి లేదని, బాపట్ల జిల్లాలోని బాణసంచా తయారీ కేంద్రాలను, నిల్వచేసే గోడౌన్ లను పోలీసు, ఫైర్ అదికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు బాణసంచా తయారీ కేంద్రాల యజమానులు, నిల్వచేసే గోడౌన్ ల యజమానులు బాణసంచా విక్రయించరాదని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను / కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయటం, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం /వదంతులను పెట్టి ప్రచారం చేయటం నేరం. అలా రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యువత బైకులకు సైలెన్సర్లు తీసి, ఇతరులను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఎక్కువ శబ్దం చేస్తూ బైకులను నడిపించటం నేరమని, ఎక్కువ శబ్దం వచ్చే వాహనాలను నడిపే వారిపై కేసులు నమోదు చేసి, బైకులు స్వాధీనం చేసుకొని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానంగా తిరిగినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పోలీస్ వారికి వెంటనే సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన ఎడల ఎలక్షన్ కమిషన్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణం జీవనం సాగించుటలో, ప్రతి పౌరుడు భాద్యతగా వ్యవహరించాలని, ప్రజలందరూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వారికి సహకరించి, వారి ముందస్తు సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# స్ట్రాంగ్ రూముల వద్ద ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు పటిష్టమైన భద్రత



రాయల్ జర్నలిజం (బాపట్ల ) మే 21 : ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఈసీఐ మార్గదర్శకాల మేరకు అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి మంగళవారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు పటిష్టమైన భద్రత కొనసాగించాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. ఆరు నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూములను ఆయన పరిశీలించిన తదుపరి దస్త్రాలను తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలకు ఆరు నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు వచ్చేందుకు మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. బ్యారికేడ్లు సిద్ధం చేసుకోవాలని, అనుమతులు లేకుండా ఎవరిని కళాశాల ప్రాంగణం వైపు రానివ్వరాదన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా సమగ్ర ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు చేపట్టాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కొరకు ప్రత్యేక టేబుల్స్, ఏవీఎం యంత్రాలలో ఓట్ల లెక్కింపు కొరకు ప్రత్యేక టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ప్రతి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించేలా వెబ్ క్యాస్టింగ్ కంట్రోల్ రూమ్ నడిపించాలన్నారు. కంట్రోల్ రూమ్ వద్దనే మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రానికి కొంత దూరంలో వాహనాల పార్కింగ్ స్థలం ఎంపిక చేయాలని ఎస్పీకి సూచించారు. మూడంచెల భద్రతపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో జి.రవీందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఓ.సి.ఎల్ కు ఇచ్చిన తూర్పు సత్రం స్థలం లీజు రద్దు చేయాలి..



రాయల్ జర్నలిజం (విజయవాడ ) మే 21 : బాపట్ల నడిబొడ్డున ఉన్న శ్రీ పేరం గరుడాచలం నాయుడు గారు దానం చేసిన తూర్పు సత్రం స్థలాన్ని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఐఓసీఎల్ వారికి లీజుకివ్వడం చట్టరిత్యా నేరమని తక్షణమే లీజును రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మంగళవారం దేవాదాయ,ధర్మాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. తూర్పు సత్రం లీజు వ్యవహారంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదని కాపు వర్గీల మనోభావాలతో పాటు బాపట్ల ప్రజల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నం సతీష్ ప్రభాకర్ కమీషనర్ కు వివరించారు. అది పేరం గరుడాచలం అనే ఓ మహాను భావుడు ఎవరైనా చని పోయినప్పుడు కర్మ కండలు జరుపుకోవటకొరకు, బాట సారులు తలదాచుకోనుట కొరకు, చదువుకునే పేద పిల్లల సంక్షేమం వంటి ఎన్నో ప్రజా ప్రయోజనాల దృశ్య తూర్పు సత్రం ను ఏర్పాటుచేసి వందల ఎకరాల భూమిని దారాదత్తం చేశారని, అటువంటి పవిత్ర స్థలం నేడు ఐ.ఓ.సి.ఎల్ వారికి లీజుకు ఇవ్వటం ను స్థానికులు, కాపుసంఘాలు నిరసిస్తున్నారని, స్థానికుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే సదరు లీజు రద్దు పరచి దాత ఆశయానికి నిలబెట్టాలని ఆయన కోరారు.

# భక్తుల కోలాహలం నడుమ అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

## భక్తులను ఆకట్టుకున్న డీజే కోలాటం భజన



రాయల్ జర్నలిజం(లక్కిరెడ్డిపల్లె) మే 21 : కళ్యాణం కమనీయం రమణీయం శ్రీ శ్రీ మర్రిచెట్టు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం . భక్తుల కోలాహలం నడుమ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దండేవాండ్లపల్లె నుండి ఉత్సవ విగ్రహాలను బాణాసంచా పేలుస్తూ బ్యాండ్ తాళ మేళాల తో కుర్నూతుల కృష్ణయ్య కుటుంబ సభ్యులు మర్రిచెట్టు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కి చేర్చారు. వేద పండితులో వెంకటనారాయణ శాస్త్రి బృందం వారిచే గణపతి పూజ , స్వస్తివాచనం, స్వామీ వారికి అభిషేకం,అలంకరణ, నవగ్రహ హెూమం, స్వామీ వారి మూలమంత్ర హెూమం లతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి చెంచులక్ష్మి వారి కళ్యాణోత్సవమును వేద పండితులు నిర్వహించారు. తాళిబొట్టు, పట్టు వస్త్రాలతో అలంకరించి సాంప్రదాయపద్ధంగా కళ్యాణం ను నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి వారి ఊరేగింపు మర్రిచెట్టు, రవీందర్ నగర్ కాలనీ దండేవాండ్లపల్లి, లక్కిరెడ్డిపల్లె టౌన్ పరిధిలో డీజే కోలాటం నడుమ నిర్వహించారు. దండే శ్రీరాములు జ్ఞాపకార్థం నిర్వహించిన డీజే కోలాటం ప్రజలను భక్తులను చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. రెండు వేల మందికి సరిపడా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని లల్లు యాదవ్ ఏర్పాటు చేయడంతో పలువురు అభినందించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమానికి ఏర్పాటు చేసిన రథంకు సహకరించిన దాత అంబాబత్తిన రమేష్ ను కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. సాసవల చిన్నమ్మ కథ దాతలు అయిన గంగాధర రాజు, శ్రీధర్ రాజు, సోమశేఖర్ రాజు, కార్తీక్, బాలాజీ లకు కమిటీ సభ్యులు అభినందించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆలయ కమిటీ నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# రేపే భావదేవుని రథోత్సవం



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 21 : ప్రతి సంవత్సరం బాపట్ల పట్టణం లో ఎంతో అంగ రంగ వైభవం గా నిర్వహించు శ్రీ మత్సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భవన్నారాయణ స్వామి వారి రథోత్సవం గురువారం మే23 వ తేది నిర్వహించనున్నట్లుగా భావపురి అయ్యప్ప స్వామి సేవా సంఘం వారు తెలియ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మత్సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భవన్నారాయణ స్వామి వారి 1431 వార్షిక బ్రహ్మోత్సవములు భాగంగా తెల్లవారితే గురువారం ఉదయం 4 గంటలకు శ్రీవారి కళ్యాణ మహోత్సవం జరుగునని, అనతరం మధ్యాహ్నం 12 గంటలకు మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుందని, భక్తులు వేలాదిగా పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించాలని, అనతరం సాయంత్రం 4:00 గంటలకు శ్రీవారి దివ్య రథోత్సవము జరుగుతుంది కావున భక్తులు వేలాదిగా పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశంలోబాబు నాగేంద్ర, కె.సుబ్బారావు (గురు స్వామి), వక్కల గడ్డ శ్రీనివాసరావు, దేశరాజు వెంకటరమణ బాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# 11వ వార్డులో వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలి

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ళ శ్రీనివాసులు



రాయల్ జర్నలిజం (రాయచోటి) మే21: మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నెలకొని ఉన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్రతో కలిసి 11 వ వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు నెలలుగా వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా వచ్చే నీళ్లు సకాలంలో రాక తీవ్రమైన తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలను పట్టించుకునే నాదుడే లేరని ఆరోపించారు.స్థానిక మున్సిపల్ కమిషనర్ ను కలిసి తాగునీటి సమస్యపై విన్నవించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదన్నారు.వారం రోజుల్లో 11వ వార్డులో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పి నెలలు గడుస్తున్న ఇటువైపు ఎవరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి తాగునీటితో ఇబ్బంది పడుతున్న 11వ వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# యూకే పోస్టు-స్టడీ వీసాలు రద్దు!




లండన్: యునైటెడ్ కింగ్‌డమ్(యూకే)లోకి వలసలను అరికట్టడానికి ప్రధానమంత్రి రిషి సునాక్ కొత్తరకం ఆలోచనలు చేస్తున్నారు. యూకేలో గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత రెండేళ్లపాటు ఇక్కడే ఉండి ఉద్యోగాలు చేసుకొనేందుకు వీలు కల్పించే పోస్టు-స్టడీ వీసాను రద్దు చేయాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. అయితే, దీనిపై సొంత మంత్రివర్గం నుంచే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండడం గమనార్హం. యూకే పోస్టు-స్టడీ వీసా పథకం 2021లో ప్రారంభమైంది. దీనితో భారతీయ విద్యార్థులు అధికంగా ప్రయోజనం పొందుతున్నారు. యూకేలో యూనివర్సిటీల్లో గ్రాడ్యుయేషన్ అభ్యసించిన తర్వాత రెండేళ్లదాకా ఇక్కడే ఉంటూ ఉద్యోగాలు చేసుకొనే వెసులుబాటు లభిస్తోంది. ఒకవేళ ఈ వీసాను రద్దుచేస్తే భారతీయ విద్యార్థులే ఎక్కువగా నష్టపోతారని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో యూకేలోకి వలసలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇవన్నీ చట్టబద్ధంగానే జరుగుతున్నప్పటికీ ప్రభుత్వానికి భారంగా మారుతున్నాయి. వలసలను అరికట్టే చర్యల్లో భాగంగా పోస్టు-స్టడీ వీసాలపై ఆంక్షలు విధించడమా లేక శాశ్వతంగా రద్దు చేయడమా అనే దానిపై ప్రధాని రిషి సునాక్ తర్జనబర్జన పడుతున్నట్లు సమాచారం. అయితే, ఈ ప్రతిపాదనను పలువురు యూకే మంత్రులు వ్యతిరేకిస్తున్నారు. విద్యాశాఖ మంత్రి గిలియన్ కీగన్, విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్ తదితరులు ఈ జాబితాలో ఉన్నారు.

# ఇక ఉబర్ బస్సులు.. తొలుత ఈ నగరంలోనే సేవలు




దిల్లీ: ప్రముఖ క్యాబ్ సేవల సంస్థ ఉబర్ త్వరలో బస్సు సేవలను ప్రారంభించనుంది. దేశ రాజధాని నగరం దిల్లీలో తొలుత ఈ సేవలను ప్రారంభించనుంది. దిల్లీ ప్రీమియం బస్ స్కీమ్ కింద ఇకపై బస్సులను నడపనుంది. ఈ మేరకు దిల్లీ రవాణా మంత్రిత్వ శాఖ నుంచి తాజాగా లైసెన్స్ అందుకుంది. ఈ తరహా లైసెన్స్ జారీ చేసిన తొలి రవాణా శాఖ దిల్లీనే. దీన్ని అందుకున్న తొలి అగ్రిగేటర్‌గా ఉబర్ నిలిచింది. ఏడాదిగా దిల్లీ-ఎన్‌సీఆర్‌తో పాటు, కోల్‌కతాలోనూ ప్రయోగాత్మకంగా ఈ సేవలు నడుపుతున్నామని ఉబర్ షటిల్ ఇండియా హెడ్ అమిత్ దేశ్‌పాండే చెప్పారు. దిల్లీలో బస్సులకు విపరీతమైన డిమాండ్ ఉన్నట్లు గమనించామన్నారు. ఇప్పుడు అధికారికంగా తమ సేవలను దిల్లీలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. బస్సు సర్వీసులకు వారం ముందు నుంచే ప్రయాణికులు బుక్ చేసుకోవచ్చని ఉబర్ తెలిపింది. బస్సు రాబోయే సమయం, బస్సు లైవ్ లొకేషన్, బస్సు రూట్లను ఎప్పటికప్పుడు ఉబర్ యాప్‌లో తెలుసుకోవచ్చని పేర్కొంది. ఒక్కో సర్వీసులో 19-50మంది ప్రయాణించడడానికి వీలుంటుందని తెలిపింది. ఉబర్ టెక్నాలజీ సాయంతో స్థానిక ఆపరేటర్లు వీటిని నడుపుతారని ఉబర్ తెలిపింది.

# చివరి రోజుల్లో నా తల్లికి ప్రభుత్వ ఆస్పత్రిలోనే చికిత్స: మోదీ



దిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి విజయం సాధించేందుకు ప్రయత్నాలు చేస్తోన్న భాజపా . ముమ్మర ప్రచారం చేస్తోంది. విపక్ష పార్టీలను ఎండగడుతోంది. ఈ క్రమంలో పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ ఇదే అంశంపై మాట్లాడారు. ఈసందర్భంగా తన తల్లి హీరాబెన్‌ను గుర్తు చేసుకున్న ఆయన.. ఆమె సాధారణ జీవనం గడిపారని, చివరి రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలోనే చికిత్స పొందారని వెల్లడించారు. "అసలు ఈ బ్రాండ్ అంటే ఏమిటో.. అది ఎలా పనిచేస్తుందో నాకు తెలియదు. ప్రజలు నా జీవితం, పని తీరును చూస్తున్నారు. 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేశా. పదేళ్లుగా ప్రధానిగా ఉన్నా.. నా తల్లి చివరి రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అలాంటప్పుడు దేశానికి బ్రాండ్ అవసరం లేదు. నా జీవితం కొంతవరకు భిన్నంగా ఉంటుందని అర్థం చేసుకోవచ్చు" అని ప్రధాని పేర్కొన్నారు.

**నాపై అతిపెద్ద ఆరోపణ..**

తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దుస్తుల విషయంలో మాజీ సీఎం తనపై చేసిన ఆరోపణలను ప్రధాని గుర్తు చేసుకున్నారు. "మోదీకి 250 జతల దుస్తులు ఉన్నాయంటూ మాజీ సీఎం అమర్‌సిన్హా చౌధరీ ఆరోపించారు. అది నా రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న అతిపెద్ద ఆరోపణ. అది తప్పైనప్పటికీ.. నాపై వచ్చిన ఆరోపణలను అంగీకరిస్తున్నట్లు నాడు ఓ బహిరంగ సభలో చెప్పాను. రూ. 250 కోట్లు దోచుకునే సీఎం కావాలా? 250 జతల దుస్తులున్న ముఖ్యమంత్రి కావాలా? అని ప్రజలను అడిగాను. ప్రజలు మాత్రం 250 జతల దుస్తులున్న సీఎం పనిచేస్తాడంటూ ముక్తకంఠంతో నినదించారు. ఆ తర్వాత నాపై ఆరోపణలు చేసే ధైర్యం ప్రత్యర్థులు చేయలేదు" అని మోదీ పేర్కొన్నారు. కాగా.. ప్రతీ ఎన్నికల సమయంలో ప్రధాని తన తల్లి పాదాలు తాకి ఆశీర్వాదం తీసుకునేవారు. కానీ, 2022లో ఆమె కన్నుమూసిన సంగతి తెలిసిందే. తన తల్లిని గుర్తు చేసుకుంటూ.. "అమ్మ ఆశీర్వాదం లేకుండా తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నా. ఈ రోజు 140 కోట్ల మంది భారతీయులు, లక్షలాది మంది తల్లుల దీవెనలు నాకున్నాయి. వారు నాపై చూపే అభిమానం, ప్రేమలే అండగా ఉన్నాయి" అని భావోద్వేగానికి గురయ్యారు.

# స్ట్రాంగ్‌రూమ్‌లకు మరింత పటిష్టభద్రత.. 2 కి.మీ. పరిధిలో నో ఫ్లయింగ్ జోన్ అమలు




అమరావతి : శాంతిభద్రతల పరిరక్షణ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. కట్టుదిట్టమైన భద్రత నడుమ కౌటింగ్ చేపట్టేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. ఎన్నికల సందర్భంగా చెలరేగిన హింస నేపథ్యంలో స్ట్రాంగ్‌రూమ్‌ను ఎన్నికల అధికారులు పరిశీలించారు. అక్కడ బందోబస్తుపై ఆరా తీశారు. భద్రత విషయంలో పోలీసులకు సూచనలు చేశారు. చెదురు ఘటనలు మినహా ఏపీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఏపీ వ్యాప్తంగా ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్‌ల దగ్గర కట్టుదిట్టమైన మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. మొదటి సర్కిల్‌కి సీఏపీఎఫ్ గార్డులు.. రెండో సర్కిల్‌కి పోలీసు బృందం, మూడో సర్కిల్ భద్రత కోసం జిల్లాల కార్యనిర్వాహక దళానికి చెందిన గార్డులు మోహరించారు. ప్రత్యేక బలగాలు 24 గంటటూ విధుల్లోనే ఉండడంతోపాటు సీసీ కెమెరాల ద్వారా స్ట్రాంగ్ రూమ్‌ని పర్యవేక్షిస్తారు అధికారులు. ఇక.. ఉమ్మడి విశాఖ జిల్లాలోని స్ట్రాంగ్‌రూమ్‌లకు మరింత పటిష్టభద్రత కల్పించారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు, విశాఖ లోక్‌సభ స్థానానికి సంబంధించిన ఈవీఎంలను ఆంధ్రా యూనివర్సిటీకి తరలించి.. స్ట్రాంగ్ రూమ్‌లకు తాళం వేశారు. పోలీసు బలగాల పహారాలో భద్రపరచారు. స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర సీసీ కెమెరాల నిరంతర నిఘాతోపాటు.. కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు కల్పించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. తాజాగా ఆంధ్ర యూనివర్సిటీకి రెండు కిలోమీటర్ల మేర రెడ్ జోన్‌గా ప్రకటించారు విశాఖ పోలీస్ కమిషనర్. అంతే కాకుండా స్ట్రాంగ్ రూమ్స్ పరిధిలో డ్రోన్‌లు, బెలూన్లు ఎగరేయకుండా నో ఫ్లయింగ్ జోన్ ప్రకటించారు. పోలీస్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విశాఖ సీపీ హెచ్చరించారు.

# గ్రానైట్ ముడిరాయి లారీల పట్టివేత



పోలీసుల ఆధీనంలో గ్రానైట్ లారీలు

బల్లికురవ: గుంటూరు విజిలెన్స్ సీఐ శ్రీహరి తన బృందంతో సోమవారం బల్లికురవ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. మల్లాయపాలెం సమీపంలోని ఈర్లకొండ గ్రానైట్ క్వారీల నుంచి ముడిరాయి తరలిస్తున్న రెండు లారీలను అదుపులోకి తీసుకున్నారు. వాటిలోని బిల్లులను పరిశీలించగా ఒక లారీపై తరలిస్తున్న ముడిరాయికి బిల్లులు లేకుండా ఉన్నట్లు గుర్తించారు. మరో లారీపై ఉన్న ముడిరాయికి బిల్లులోని కొలతకు భారీగా తేడాలు ఉండటంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతర వాటిని బల్లికురవ పోలీసులకు అప్పగించారు. సంతమాగులూరు మండలం గురిజేపల్లి సమీపంలోని క్వారీ నుంచి ముడిరాయి తరలిస్తున్న మరో లారీని స్వాధీనం చేసుకున్నారు. వీటన్నింటికీ కొలతల ఆధారంగా జరిమానా విధించనున్నట్లు సీఐ చెప్పారు.

# మతబోధకుడి స్థాయి నుంచి అధ్యక్ష పీఠం వరకు

టెహ్రాన్: ఇబ్రహీం రైసీ.. ప్రస్తుత ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీకే కాదు.. అంతకుముందు అధినేతగా ఉన్న ఖొమైనీకీ సన్నిహితుడే. ఈ ఇద్దరి అధినేతల అండతోనే మతబోధకుడిగా ప్రస్థానం ప్రారంభించిన రైసీ అధ్యక్ష స్థానం వరకు ఎదిగారు. రైసీ సంస్కరణ వాది కాదు.. కరడుగట్టిన సంప్రదాయ వాది. మత ప్రబోధకుడిగా జీవితం ఆరంభించారు. తర్వాత అంచెలంచెలుగా ఎదిగారు. తొలుత ప్రభుత్వ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహించారు. 1988.. రైసీ జీవితంలో అత్యంత వివాదాస్పదమైన సంవత్సరం. ఆ ఏడాది తన తోటి జడ్జీలతో కలిసి రాజకీయ ఖైదీలకు మరణశిక్షలను అమలు చేశారు. దీంతో వామపక్ష భావాలున్న దాదాపు 5 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తీర్పుల నేపథ్యంలో 'టెహ్రాన్ కసాయి'గా రైసీకి పేరొచ్చింది. అధ్యక్షుడిగా పోటీ చేసిన సందర్భంలోనూ మానవహక్కుల సంఘాలు ఆయనకు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించాయి. గతంలో ఖురాన్‌ను ముద్దాడి ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించిన చరిత్ర రైసీకి ఉంది. అధ్యక్షుడిగా ఎన్నికైనా ఓ పరిపాలనావేత్తగా ప్రవర్తించలేదని.. మత ప్రభోధకుడిగానే వ్యవహరించారన్నది ఆయనపై ప్రధాన విమర్శ.

**పాత్ర పరిమితమే కానీ..**

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం జరుగుతున్న వేళ రైసీ మరణం ఇరాన్‌కు ఎదురుదెబ్బే. ఎందుకంటే టెహ్రాన్ తన చరిత్రలోనే తొలిసారి ఇజ్రాయెల్‌పై ఇటీవల నేరుగా డ్రోన్లతో దాడి చేసింది. అణుశుద్ధి కార్యక్రమంలోనూ పురోగతి సాధించింది. రష్యా, చైనాలకూ దగ్గరవుతోంది. అమెరికాకు వ్యతిరేకంగా ఒక బలమైన కూటమిని తయారు చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతోంది. ఇజ్రాయెల్-హమాస్ పోరులో పాలస్తీనియన్లకు అండగా నిలుస్తూ ముస్లిం దేశాల్లో పెద్దన్న పాత్ర పోషిస్తోంది. వాస్తవానికి ఇరాన్‌లో అధ్యక్షుడిది పరిమితమైన పాత్రే. పెద్దగా అధికారాలు ఉండవు. నిర్ణయాధికారం ఖమేనీదే. కాకపోతే సుప్రీం అధినేతకు విధేయుడిగా, ఆయన ఆదేశాలను తూచ తప్పక రైసీ పాటిస్తూ వచ్చారు. అంతకు ముందు అధ్యక్షులు స్వతంత్ర నిర్ణయాలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. రైసీ ఎన్నడూ ఖమేనీ మాట జవదాటలేదు. ఈ నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికల్లో మళ్లీ ఖమేనీ అనుకూల వ్యక్తి అధికార పీఠం ఎక్కేవరకు ఇరాన్‌లో రాజకీయ అస్థిరత కొనసాగే అవకాశం ఉంది.

**ఖమేనీ ఆశీస్సులతోనే..**


2015లో అమెరికాతో ఇరాన్ అణుఒప్పందం చేసుకోవడాన్ని రైసీ తీవ్రంగా వ్యతిరేకించారు. 2017లో అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ సంస్కరణలకు మొగ్గు చూపే హసన్ రౌహానీని ప్రజలు గెలిపించారు. అయినప్పటికీ ఖమేనీ అశీస్సులతో కీలక పదవుల్లో కొనసాగారు. దేశంలోని అతివాద వర్గం నుంచి బలమైన మద్దతు కూడగట్టుకున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లారు. 2021 అధ్యక్ష ఎన్నికల్లో విజేతగా నిలిచారు. అంతేకాదు.. భవిష్యత్తులో ఖమేనీ వారసుడిగా సుప్రీం నేతగా కూడా రైసీ పగ్గాలు చేపడతారని చాలా మంది భావించారు. అయితే అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత పాలనపై రైసీ చూపిన ముద్ర లేదనే చెప్పాలి. ఖమేనీ ఆదేశాలనే ఆయన శిరసావహిస్తూ వచ్చారు. 2022లో మాసా అమీని అనే యువతి హిజాబ్ ధరించలేదని ఇరాన్ నైతిక పోలీసులు దాడి చేసి చంపడంతో రైసీ సర్కారుపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత వచ్చింది. ఆ అల్లర్లలో దాదాపు 500 మంది చనిపోయారు. 22 వేల మందికి పైగా పౌరులు నిర్బంధానికి గురయ్యారు.

# జైపూర్‌కు శ్రీసిటీ కొబెల్కో క్రేన్ల రవాణా



న్యూఢిల్లీ : తడశ్రీసిటీ లోని కొబెల్కో ఇండియా సంస్థ, సోమవారం తమ పరిశ్రమ ఉత్పత్తులైన భారీ ఎక్స్‌కవేటర్‌లను (మట్టి తవ్వే యంత్రం) తడ రైల్వే స్టేషన్ నుండి రైలులో రాజస్థాన్‌లోని జైపూర్‌కు రవాణా చేసింది. ఇది తడ రైల్వే స్టేషన్ నుండి "మేడ్ ఏ శ్రీ సిటీ" పారిశ్రామిక ఉత్పత్తుల మొట్టమొదటి ప్రత్యక్ష రైలు రవాణా కావడం విశేషం. తమ మొదటి రవాణాలో 35 ఎక్స్‌కవేటర్‌లను కొబెల్కో సంస్థ తరలించింది. ఉత్తరభారతదేశానికి రైలు రవాణా దిశగా పెరుగుతున్న డిమాండు దష్ట్యా తమ భారీ వాహనాల రవాణాకు ఈ సదుపాయాన్ని ఎంచుకున్నట్లు కొబెల్కో ప్రతినిధి పేర్కొన్నారు. దీంతో పాటు, ఈ రైలు రవాణా ద్వారా 20 శాతం వరకు ఖర్చు ఆదా అవుతుందన్నారు. ఇంకా, ట్రక్కుల ద్వారా చేసే రోడ్డు రవాణాతో పోలిస్తే ఈ పద్ధతి కర్బన ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుందని చెప్పారు. తడ రైలు రవాణా సేవలపై శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. ఈ రవాణా కోసం తడ స్టేషన్‌లో మెరుగైన కార్గో హ్యాండ్లింగ్ సౌకర్యాలు, కంటైనర్ జోన్, మెరుగైన మౌలిక సదుపాయాలను రైల్వే శాఖ కల్పించాలని ఆయన చెప్పారు. ఇది వ్యాపార అవసరాలకు ఎంతో సౌకర్యవంతంగా ఉండడమే కాకుండా, రైల్వే శాఖకు గణనీయమైన ఆదాయాన్ని సమకూర్చు తుందని అన్నారు. తక్కువ ఖర్చుతో తమ ఉత్పత్తులను రవాణా చేయడానికి శ్రీసిటీ పరిసర ప్రాంతాల పరిశ్రమలకు ఇది అత్యంత ప్రయోజనకరమైన సదుపాయంగా ఆయన వ్యాఖ్యానించారు.

# నెతన్యాహుపై అరెస్టు వారెంట్ ఇవ్వండి



జెరుసలేం: ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సహా హమాస్, ఇజ్రాయెల్ నేతలకు అరెస్టు వారెంట్ జారీ చేయాలని అంతర్జాతీయ నేర న్యాయస్థానం(ఐసీసీ) ప్రధాన ప్రాసిక్యూటర్ సోమవారం కీలక అభ్యర్థనలు చేశారు. గాజా స్ట్రిప్‌లో నెతన్యాహు, ఇజ్రాయెల్ రక్షణమంత్రి యెవా గాలెంట్ యుద్ధ నేరాలకు పాల్పడ్డారని చీఫ్ ప్రాసిక్యూటర్ కరీమ్‌ఖాన్ ఆరోపించారు. వారి కారణంగా ఎంతోమంది అమాయక పౌరులు బాధలు అనుభవిస్తున్నారని, ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు. ఈ యుద్ధంలో అనేకమంది మహిళలు, చిన్నారులు, పసికందులు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. మరోపక్క అక్టోబరు 7న ఇజ్రాయెల్ పౌరులపై పాల్పడిన నేరాలకు హమాస్ నేతలు యహ్యా సిన్వర్, మహమ్మద్ డెయిఫ్, ఇస్మాయిల్ హనియాపై అరెస్టు వారెంట్లు జారీ చేయాలని కరీమ్‌ఖాన్ అభ్యర్థించారు. వీరి మెరుపు దాడులతో ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయని, ఎంతోమంది తమ ప్రియమైనవారిని కోల్పోయారన్నారు. ప్రాసిక్యూటర్ వినతిపై ఐసీసీ విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది. మరోపక్క 2014 నాటి గాజా యుద్ధం కేసులో ఇజ్రాయెల్ సైనిక అధికారులు, నేతలపై ఐసీసీ అరెస్టు వారెంట్లు జారీ చేసే అవకాశాలున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఒకవేళ ఈ వారెంట్లు జారీ అయితే, ఆ దేశ అధికారులను ఐసీసీ భాగస్వామ్య దేశాల్లో అరెస్టుచేసే ప్రమాదం ఉంది.


**ఖండించిన నెతన్యాహు, జో బైడెన్**

ఐసీసీ ప్రాసిక్యూటర్ వినతిని ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఇది దారుణమైన విజ్ఞాపన అని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మండిపడ్డారు. ఈ తప్పిదాన్ని చరిత్ర ఎల్లకాలం గుర్తుంచుకుంటుందని ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి కాజ్ ధ్వజమెత్తారు. దీన్ని ఎదుర్కొనడానికి తామో ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేస్తామని వివరించారు. కాగా ఐసీసీ ప్రాసిక్యూటర్ వినతిని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఖండించారు. ఇజ్రాయెల్ నేతలను, హమాస్ తీవ్రవాదులను ఒక గాటనకట్టడం ఎంతమాత్రం ఆమోదయోగ్యంగా లేదన్నారు.

**బాధితులను, తలారిని ఒకే గాటన కట్టారు: హమాస్**

ఐసీసీకి కరీమ్‌ఖాన్ చేసిన విజ్ఞప్తిపై హమాస్ ఆక్షేపణలు తెలిపింది. ఈ చర్య బాధితులను, తలారిని ఒకే గాటన కట్టినట్లుందని విమర్శించింది. ఇద్దరు ఇజ్రాయెల్ నేతల అరెస్టునే కోరారని తప్పుపట్టింది. మిగిలిన నేతల అరెస్టును కోరాలని సూచించింది. ఇజ్రాయెల్ ఆక్రమణను, సైనిక దాడిని అడ్డుకునే హక్కు తమకుందని ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

# కేంద్రం సూపర్ స్కీమ్.. ప్రతి విద్యార్థి సులువుగా రూ.4 లక్షలు పొందే అవకాశం?



న్యూఢిల్లీ : కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ సర్కార్ పదుల సంఖ్యలో పథకాలను అమలు చేస్తున్నా చాలా పథకాలకు సరైన ప్రచారం దక్కడం లేదు. అయితే కేంద్రం అమలు చేస్తున్న పథకాలలో కొన్ని పథకాల ద్వారా విద్యార్థులకు అదిరిపోయే ప్రయోజనాలు లభిస్తున్నాయి. వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ లోన్ స్కీమ్ పేరుతో మోదీ సర్కార్ ఒక స్కీమ్ ను అమలు చేస్తుండటం గమనార్హం. యువతకు కేంద్రం ఆర్థిక సహాయం చేయాలనే మంచి ఆలోచనతో ఈ స్కీమ్ ను అమలు చేస్తోంది. ఈ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకున్న యువత తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుని సులువుగా ఉద్యోగం సాధించవచ్చు. ఈ స్కీమ్ లో భాగంగా కేంద్రం ఇచ్చే మొత్తాన్ని వొకేషనల్ ఎడ్యుకేషన్, ట్రైనింగ్ కోర్సు కోసం ఉపయోగించవచ్చు. విద్యార్థులు ఇతర ఖర్చుల కోసం కూడా ఈ స్కీమ్ కు సంబంధించిన డబ్బులను ఉపయోగించవచ్చు. విద్యార్థి అవసరాలను బట్టి లోన్ మంజూరు కానుండగా గరిష్టంగా 4 లక్షల రూపాయల వరకు రుణం పొందే అవకాశం ఉంటుంది. ఈ స్కీమ్ విషయంలో రుణం ఇచ్చే సంస్థను బట్టి వడ్డీ రేటు మారతుంది. తీసుకున్న రుణాన్ని 7 సంవత్సరాలలో తిరిగి చెల్లించాల్సి ఉంటుందని సమాచారం అందుతోంది. ఎవరైతే రుణాన్ని తీసుకుంటారో వాళ్లు 7 సంవత్సరాలలో తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. స్టేట్ స్కిల్ కార్పొరేషన్ మద్దతు ఉన్న సంస్థలో ప్రవేశం పొందిన వాళ్లు ఈ రుణం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాలు అయితే ఉంటాయని చెప్పవచ్చు. 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న విద్యార్థులు ఈ లోన్ కోసం దరఖాస్తు చేసుకుని స్కీమ్ బెనిఫిట్స్ ను పొందే అవకాశాలు అయితే ఉంటాయి. ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ , నివాస ధృవీ కరణ పత్రం, అకౌంట్ వివరాలు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ పత్రం కలిగి ఉన్నవాళ్లు ఈ స్కీమ్ కోసం దరఖాస్తు చేసుకునే ఛాన్స్ ఉంటుంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# శిక్ష పడినా ప్రాథమిక హక్కులు దూరం కావు



హైదరాబాద్ : జైలుశిక్ష పడినంత మాత్రాన ఖైదీలు తమ ప్రాథమిక హక్కులను కోల్పోరని హైకోర్టు స్పష్టం చేసింది.జైల్లో హత్యకు గురైన ఖైదీ కుటుంబానికి పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. ఓ హత్య కేసులో 2012 నుంచి జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న మెదక్ జిల్లా టేక్మల్ మండలం కౌసంగి గ్రామానికి చెందిన కరోళ్ల వెంకయ్య.. తనకు విధించిన శిక్షను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇది పెండింగ్‌లో ఉండగానే 2012 జూలై నెలలో చర్లపల్లి జైల్లో దాసరి నర్సింహులు అనే తోటి ఖైదీ చేసిన దాడిలో మృత్యువాతపడ్డారు. తన భర్త మరణానికి జైలు అధికారుల నిర్లక్ష్యమే కారణమని, కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.10 లక్షల పరిహారం ఇప్పించాలని అతడి భార్య జయమ్మ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. చర్లపల్లి జైలు సూపరింటెండెంట్ తరఫున ప్రభుత్వ న్యాయవాది వాదిస్తూ.. తోటి ఖైదీ చేసిన పనికి పరిహారం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉండదని పేర్కొన్నారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. జైల్లో ఉన్న ప్రతి ఖైదీ ప్రాణాలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత అధికారులకు ఉంటుందని తెలిపింది. జైలుశిక్ష పడినంత మాత్రాన జైల్లో ఉన్న ఖైదీలు ప్రాథమిక, రాజ్యాంగ హక్కులను కోల్పోరని స్పష్టంచేసింది. నైపుణ్యం లేని కూలీకి ఇచ్చే రోజువారీ కనీస వేతనం ఆధారంగా పరిహారాన్ని లెక్కించినట్టు తెలిపింది. అందులో ఇప్పటికే ప్రభుత్వం చెల్లించిన రూ.లక్ష పోగా మిగిలిన రూ.6.20 లక్షలను 6 శాతం వడ్డీతో కలిపి మూడునెలల్లో చెల్లించాలని తుది తీర్పు వెలువరించింది.

# విప్రోలో అనూహ్య పరిణామాలు.. కొత్త సీఈఓ శ్రీనివాస్ పల్లియా రాకతో మారిన సీను

అమరావతి : ప్రముఖ టెక్నాలజీ సంస్థ విప్రోలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. విప్రో సీఈఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ పల్లియా.. రెండు నెలలు లోపే సంస్థ మాజీ సీఈఓ థియరీ డెలాపోర్టే సీఈఓగా పని చేసే సమయంలో పలు విభాగాల్లో ముఖ్యపాత్ర పోషించిన టాప్ మేనేజ్మెంట్‌ను ఇతర విభాగాలకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు.విప్రోను ముందుకు నడిపించే తన నమ?మకస్తుల్ని అక్కున చేర్చుకుంటున్నారు పల్లియా. ఇందులో భాగంగా థియరీ డెలాపోర్టేకు నమ్మకస్తులైన ముగ్గురు టాప్ ఎగ్జిక్యూటీవ్‌లు బదిలి చేశారు.ఇక విప్రో వ్యాపారం పుంజుకునేలా శ్రీనివాస్ పల్లియా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా విప్రోలో ప్రముఖ పాత్ర పోషించే ఫుల్‌స్ట్రైడ్ క్లౌడ్, ఎంటర్‌ప్రైజ్ ఫ్యూచరింగ్, ఇంజనీరింగ్ ఎడ్జ్ అండ్ కన్సల్టింగ్ విభాగాల్లో మార్పులు చేశారు.సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎకోసిస్టమ్స్ %డ% పార్ట్‌నర్‌షిప్ గ్లోబల్ హెడ్, జాసన్ ఐచెన్‌హోల్జ్ వ్యాపార కార్యకలాపాల గురించి ఇప్పుడు విప్రో ఫుల్‌స్ట్రైడ్ క్లౌడ్ బిజినెస్ లైన్ హెడ్ జో డెబెకర్‌కి రిపోర్ట్ చేయాలి. ఐచెన్‌హోల్జ్ ఆగస్ట్ 2021లో విప్రోలో చేరగా, డెబెకర్ జనవరి 2022లో విప్రోలో బాధ్యతలు చేపట్టారు.విప్రో ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా స్ట్రాటజిక్ మార్కెట్ యూనిట్‌కు సీఈఓగా వినయ్ ఫిరాకే కొద్ది రోజుల క్రితం నియమించింది. ఆయన నియమాకం తర్వాత విప్రో కంపెనీ బెనెలక్స్, నార్డిక్ దేశాలు కార్యకలాపాలను కలిపి ఒకే ఉత్తర ఐరోపా ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది




.ప్రస్తుత బెనెలక్స్ దేశ విప్రో మేనేజింగ్ డైరెక్టర్ శరత్ చంద్ కొత్త ఉత్తర ఐరోపా ప్రాంతానికి నాయకత్వం వహిస్తారని కంపెనీ తెలిపింది.దీంతో పాటు విప్రో ఉనికి ఎక్కువగా ఉన్న యూరోపియన్ దేశాల్లో తన వ్యాపారాన్ని మరింత ముమ్మరం చేసేందుకు యూకే, ఐర్లాండ్, జర్మనీ, స్విట్జర్లాండ్, నార్డిక్స్, బెనెలక్స్, దక్షిణ ఐరోపాతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో తన డెలివరీ లొకేషన్లను ఏర్పాటు చేయనుంది.విప్రో ఇంజినీరింగ్ ఎడ్జ్‌లో, నోకియాతో ప్రైవేట్ వైర్‌లెస్ జాయింట్ సొల్యూషన్ కోసం విప్రో ఎంగేజ్‌మెంట్ లీడర్‌గా శ్రేయాస్ భోసలే నియమించింది.ఇలా విప్రో కంపెనీ తన యూనిట్‌లలో భారీ మార్పులు చేసినట్లు వెలుగులోకి వచ్చిన నివేదికలు హైలెట్ చేస్తున్నాయి.

# లోయలో పడ్డ వ్యాన్.. ఏకంగా 17 మంది మృతి..!



అమరావతి :ఛతిస్ గడ్ లోని కబీర్ ధామ్ జిల్లాలో ఒక ఘోరమైన రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది.. పికప్ వాహనం అదుపుతప్పి లోయలో పడినట్టుగా తెలుస్తోంది. ఈ ఘటనలో ఏకంగా 18 మంది మరణించారు.ముఖ్యంగా మృతులలో 14 మంది మహిళలు ఉన్నారట.మరో నలుగురికి తీవ్రమైన గాయాలైనట్లుగా సమాచారం. కుక్ దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహపాని గ్రామ సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అక్కడ గిరిజన తెగకు చెందినవారు 25 నుంచి 30 మంది అడవి నుంచి ఆకులు సేకరించుకొని వస్తూ ఉండగా వారు ప్రయాణిస్తున్న ఈ వాహనం బోల్తా పడినట్లు తెలుస్తోంది.ముఖ్యంగా వారు ప్రయాణిస్తున్నటువంటి దారి మలుపులు ఉండడం చేత అదుపుతప్పి సుమారుగా 20 అడుగుల లోయలో వివాహం పడినట్లుగా తెలుస్తోంది. ఈ సమాచారం అందిన వెంటనే పోలీసులు కూడా ఆ సంఘటన స్థలానికి చేరుకున్నారు. వెంటనే హుటాహుటిగా ఆసుపత్రికి క్షతగాత్రులను కూడా తరలించారు.. కొంత మంది అక్కడికక్కడే మరణించగా మరి కొంత మంది చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లుగా అక్కడ పోలీసులు తెలియజేశారు. అయితే వీరంతా కూడా అక్కడ కుయ్ నివాసితులు అన్నట్లుగా పోలీసులు తెలియజేశారు.బైగా కమ్యూనిటీకి చెందిన ఈ ప్రజలు ఎక్కువగా బీడీ తయారీలో చేస్తూ ఉంటారట. వీరి జీవనం ఉపాధి కోసం వీరు ఎండిపోయిన ఆకులను అడవులలో సేకరిస్తూ ఉంటారు. ఈ ఆకులతో బీడీలు చుట్టి వారి జీవన యొక్క ఉపాధిని గడుపుకుంటూ ఉంటారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే చతిస్ గడ్ ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ వీరి మరణానికి సంతాపం తెలియజేశారు.. అయితే గాయాలైన వారికి కూడా మెరుగైన వైద్యం అందించాలని అక్కడ అధికారులను కూడా ఆదేశించారు. మృతుల కుటుంబాలకు కూడా అన్ని విధాలుగా అండగా ఉంటామని చతిస్ గడ్ ప్రభుత్వం తెలియజేసింది. ఈ విషయం అక్కడ ప్రజలను కూడా భయభ్రాంతులకు గురిచేస్తోంది ప్రభుత్వం వీరికి సరైన రోడ్డులు అందించేలా చూడాలని కోరుకుంటున్నారు.

# షర్మిల గెలిచేనా.. ఆమె లెక్కలే వేరబ్బా..!

అమరావతి : ఎక్కడ ఎన్నికలు జరిగినా కూడా అభ్యర్థులు ఎవరైనా సరే తమ గెలుపు పైన లెక్కేసుకుంటూ ఉంటారు. ముఖ్యంగా ఏ ఏ ప్రాంతాలలో తమకు అనుకూలంగా ఓట్లు వేశారనే విషయం పైన కూడా ఆరా తీస్తూ ఉంటారు. అలా కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కూడా కొన్ని లెక్కలు వేసుకున్నట్లు తెలుస్తోంది.. కడప లోక్సభ స్థానం నుంచి ఈమె కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగింది.. ఎన్నికల ప్రచారంలో ఈమె యొక్క సపోర్టుగా వివేకానంద కుమార్తె సునీత కూడా తోడుగా నిలిచింది. ముఖ్యంగా వివేకానంద హత్య కేసు కేంద్రంగా అక్కా చెల్లెలు ఇద్దరూ కూడా కీలకమైన పాయింట్ మీదే మాట్లాడుతూ ప్రచారం చేశారు.వైయస్ జగన్ , వైసీపీకడపఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి పైన చెలరేగుతూ నానా మాటలు మాట్లాడారు. ముఖ్యంగా అవినాష్ రెడ్డి హంతకుడని.. అలాంటి నాయకుడికి ఏ విధంగా సీటు ఇస్తారంటూ కూడా వైసిపి అధినేత జగన్ ను పదేపదే దుర్భాషలాడారు. షర్మిల తాను రాజన్న బిడ్డనని కచ్చితంగా అందరూ గెలిపించాలంటూ కొంగుబట్టుకొని మరీ అభ్యర్థించింది. అటు షర్మిల ఇటు సునీత ఇద్దరూ కూడా ప్రచారం జోరుగా చేశారు. ముఖ్యంగా వైసిపి ఓటు బ్యాంకు ని టార్గెట్ చేయడం జరిగింది వీరు.ముఖ్యంగా కడపలో వైసీపీ పార్టీకి అండగా నిలిచిన ముస్లిం, క్రిస్టియన్ , మైనారిటీ ఓట్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలలో షర్మిల గట్టిగానే ప్రయత్నం చేసింది.. ముఖ్యంగా తాను గెలవకపోయినా పరవాలేదు కానీ అవినాష్ రెడ్డిని



ఓడించాలనే పట్టుదలతోనే షర్మిల పన్నాగం పన్నినట్లు తెలుస్తోంది. కేవలం వైసీపీ ఓట్లను చీల్చి టిడిపి పార్టీకి రాజకీయ ప్రయోజనం కలిగించేలా అన్ని అస్త్రాలను కూడా షర్మిల ఒక్కొక్కటిగా ప్రయోగిస్తూ వచ్చింది.. చివరికి తన తల్లి విజయమ్మతో కూడా తనకు ఓటు వేయాలనే విధంగా మాట్లాడించింది.ఎన్నికల ప్రచారానికి ఒక గంట ముందు కూడా రాహుల్ ను కడపకు తీసుకువచ్చి ముస్లిం ఓటర్లను చీల్చే ప్రయత్నం కూడా చేసింది. ప్రస్తుతం అయితే షర్మిల అటు క్రిస్టియన్ ఓట్లు తమకే పడ్డాయని భ్రమలో ఉన్నది అలాగే ఎంపీ విషయానికి వస్తే ..క్రాస్ ఓటింగ్ కూడా జరిగిందనే మాట చాలా ఎక్కువగా వినిపిస్తోంది..

# అమెరికాలో తెలుగు మహిళ జయ బాదిగ అరుదైన ఘనత

వాషింగ్టన్: ఇప్పటికే అగ్రరాజ్యం అమెరికాలతో భారతీయులు ముఖ్యంగా తెలుగువారు ఎన్నో కీలకమైన పదవులు, బాధ్యతలో కొనసాగుతున్నారు. తాజాగా, మరో తెలుగు మహిళ అరుదైన ఘనతను సాధించారు.అమెరికాలో తెలుగు మహిళ జయ బాదిగకు అరుదైన గౌరవం దక్కింది.కాలిఫోర్నియాలోని శాక్రమెంట్ కౌంటీ సుపీరియర్ కోర్టు జడ్జీగా జయ బాదిగ నియమితులయ్యారు. దీంతో తెలుగు రాష్ట్రాల నుంచి కాలిఫోర్నియాలో జడ్జీగా బాధ్యతలు చేపట్టిన తొలి వ్యక్తిగా ఆమె నిలిచారు. 2022 నుంచి ఇదే కోర్టులో కమీషనర్‌గా జయ కొనసాగుతున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడకు చెందిన జయ బాదిగ.. హైదరాబాద్‌లో తన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత అమెరికా వెళ్లిన జయ.. బోస్టన్ విశ్వవిద్యాలయంలో ఎంఏ పూర్తి చేశారు. అనంతరం శాంటా క్లారా విశ్వవిద్యాలయం నుంచి లా పట్టా అందుకున్నారు.ఆ తర్వాత 2009లో కాలిఫోర్నియా స్టేట్ బార్ ఎగ్జామ్ క్లియర్ చేశారు జయ. 10 ఏళ్లకు పైగా న్యాయవాద వృత్తిలో ప్రైవేట్ ప్రాక్టీస్ కొనసాగించారు. అంతేగాక, లాభాపేక్ష లేకుండా పలు కేసుల్లో ప్రభుత్వం తరఫున వాదించారు జయ. మరోవైపు, మెక్‌జార్జ్ స్కూల్ ఆఫ్ లాలో అధ్యాపకురాలిగాను పని చేశారు. తాజాగా, కాలిఫోర్నియాలోని శాక్రమెంట్ కౌంటీ సుపీరియర్ కోర్టు జడ్జీగా జయ బాదిగ నియమితులవడం తెలుగువారికి గర్వకారణంగా చెప్పవచ్చు.

# రాజకీయనాయకులకు పల్నాడు ఎస్పీ మలికా గార్గ్ వార్నింగ్.. పోలీస్ అధికారులకు హెచ్చరిక

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ వేళ, పోలింగ్ తర్వాత అనేక ప్రాంతాలలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా పల్నాడు జిల్లా దాడులతో అట్టుడికి పోయింది.టిడిపి, వైసిపి వర్గాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలు హింసాత్మకంగా మారి పల్నాడులో శాంతిభద్రతల సమస్య ఏర్పడింది. పల్నాడులో పోలింగ్ రోజు మాత్రమే కాదు, ఆ తర్వాత కూడా చోటు చేసుకున్న దాడులతో అక్కడ శాంతిభద్రతలు అదుపుతప్పాయి.

**పల్నాడు ఎస్పీపై వేటు వేసిన ఈసీ :** కర్రలు, రాళ్లు, రాడ్లు, కత్తులు పెట్రోల్ బాంబులు, నాటు బాంబులతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో దాడుల్లో చాలా మందికి గాయాలయ్యాయి. పల్నాడు రక్తసిక్తమైంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు భారీగా ధ్వంసమయ్యాయి. పల్నాడులో శాంతి భద్రతలను కాపాడి, అల్లర్లను కంట్రోల్ చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం వైఫల్యం చెందడంతో ఈసీ జిల్లా ఎస్పీపై వేటు వేసింది.

**పల్నాడు ఎస్పీగా మలికా గార్గ్ :** పల్నాడు లో జరిగిన ఘటనలపై సిట్ దర్యాప్తుకు ఆదేశించింది. దీంతో సిట్ బృందం రెండు రోజులుగా పల్నాడులో పర్యటించి అక్కడ ఘర్షణలపై విచారణ జరిపి నివేదిక తయారుచేసి డీజీపీకి అందించింది. పల్నాడు ఎస్పి బిందు మాధవ్ పై ఎన్నికల సంఘం సస్పెన్షన్ వేటు ఆమె స్థానంలో నూతనంగా మహిళా ఐపీఎస్ అధికారిణి మలికా గార్గ్ నేడు బాధ్యతలను చేపట్టారు.

**పల్నాడులో శాంతి భద్రతలు అదుపు తప్పాయి :** ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 4వ తేదీన సజావుగా కౌంటింగ్ సాగేలా చూడటం నా మొదటి లక్ష్యమని మలికా గార్గ్ పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ పైన ప్రధానంగా దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఇటీవల చోటు చేసుకున్న కొన్ని ఘటనల వల్ల పల్నాడులో శాంతిభద్రతలు అదుపుతప్పాయి అని పేర్కొన్న ఆమె రాజకీయ పార్టీల నాయకులకు హెచ్చరికలు జారీ చేశారు.

**రాజకీయ పార్టీల నాయకులకు ఎస్పీ వార్నింగ్ :** రాజకీయ నాయకులు లా అండ్ ఆర్డర్ ను గౌరవించాలని సూచించిన ఎస్పీ, రాజకీయ పార్టీల నాయకులు చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పల్నాడు జిల్లాలో ప్రశాంతత నెలకొల్పటానికి తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు తప్పు చేస్తే ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని మలికా గార్గ్ వార్నింగ్ ఇచ్చారు.


# శ్రీవారి భక్తులకు శుభవార్త..ఆ దర్శనాలు పునః ప్రారంభం..



అమరావతి : శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం ఓ శుభవార్తను అందించింది. వీఐపీ బ్రేక్ దర్శనానికి నిన్నటి (సోమవారం) నుంచి టీటీడీ తిరిగి సిఫారసు లేఖలను స్వీకరిస్తోంది.ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆగిపోయిన వీఐపీ బ్రేక్ దర్శనాలు పునః ప్రారంభమయ్యాయి. సోమవారం నుంచి ఈ లేఖల్ని అనుమతిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మే 13వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగియడంతో పాటు శ్రీవారి భక్తుల రద్దీ పెరగడంతో తిరుమల ఆలయ ఈవో ఈసీకి మే 15వ తేదీన లేఖ రాశారు. తిరిగి తిరుమలలో వీఐపీల సిఫార్సు బ్రేక్ టికెట్ల జారీకి అనుమతించాలని ఈసీకి టీటీడి విజ్ఞప్తి చేసింది. టీటీడీ అభ్యర్థనను పరిశీలించిన కేంద్ర ఎన్నికల కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో సోమవారం నుంచి వీఐపీ బ్రేక్ దర్శనాలు తిరిగి ప్రారంభమయ్యాయి.ఈ దర్శనాల్లో భాగంగా గతంలో మాదిరిగానే రోజుకు పది వీఐపీ బ్రేక్, పది రూ.300 ఎస్ఈడీ టికెట్లు జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ఎంపీలకు 12 వీఐపీ బ్రేక్ టిక్కెట్లు, ఎమ్మెల్యేలకు ఆరు చొప్పున వీఐపీ బ్రేక్ టికెట్లను సిఫార్సు లేఖలపై జారీ చేస్తోన్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 22న నృసింహ జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ప్రతి ఏటా వైశాఖ మాసం స్వాతి నక్షత్రంలో నృసింహ జయంతిని నిర్వహిస్తారు. ఈ జయంతిలో భాగంగా శ్రీ యోగ నరసింహస్వామివారి మూలమూర్తికి ప్రత్యేక అభిషేకం వంటి కార్యక్రమాలు చేస్తారు. వైశాఖ మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ నరసింహస్వామి వారికి తిరుమల వసంత మండపంలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పూజ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని భక్తులు టీవీలో లైవ్‌లో వీక్షించొచ్చు. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. వీటితో పాటు ఈ నెల 22వ తేదిన తిరుమలలోని తరిగొండ శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, ఆలయ ప్రాంగణంలో పుష్పాంజలి వంటివి నిర్వహించనున్నారు. ఇక, సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో గోష్టి గానం, హరికథ చేయనున్నారు.

# పిఠాపురంలో మారిపోయిన్ సీన్..

అమరావతి : ఏపీలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 175 ఎమ్మెల్యే స్థానాలకు, 25 పార్లమెంట్ స్థానాలకు ఈ నెల 13న ఎన్నికలు జరిగాయి. నేతల జాతకం ఈవీఎం మిషన్లలో నిక్షిప్తం అయ్యాయి.గెలుపుపై ఇరు వర్గాలు కూడా ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమ సొంత గ్రామాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపించడంతో ఈసారి ఓటింగ్ శాతం పెరిగింది. ఏపీలో దాదాపు 81 శాతం ఓటింగ్ జరిగింది. 2019 సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే ఇది ఎక్కువే. గత ఎన్నికల్లో 79.8 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ సరళిని బట్టి ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఓటర్ల తీర్పు ఎలా ఉండబోతుందో అని నేతలు సైతం ఆందోళనకు గురవుతున్నారు.ఇక గత ఎన్నికల్లో పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయిన పవన్ కల్యాణ్..ఈసారి పిఠాపురం నుంచి బరిలో దిగారు.ఈసారి ఎలాగైనా గెలిచి చట్ట సభల్లో అడుగుపెట్టడానికి పవన్ కల్యాణ్ చేయని ప్రయత్నం లేదు. దాదాపు తొంబై వేలకు పైగానే కాపు ఓటర్లు నియోజకర్గంలో ఉండటంతో పవన్ అక్కడ నుంచి పోటీ నుంచి పోటీ చూశారు. పవన్ కల్యాణ్ కోసం తెలుగు ఇండస్ట్రీ మొత్తం కూడా కదిలొచ్చి ఆయన కోసం ప్రచారం చేయడం జరిగింది. టీడీపీ శ్రేణులు కూడా సహకరించడంతో పవన్ గెలుపు ఈజీగా అని అంతా భావిస్తున్నారు. పోలింగ్ సరళని చూసిన తర్వాత పవన్ కల్యాణ్‌కు మెజార్టీ ఎంత అనే దానిపైనే చర్చ సాగుతోంది. అయితే పిఠాపురంలో ఆయన గెలుపు అంత సులువు కాదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.పోలింగ్ తర్వాత రెండు రోజులు లక్ష మెజార్టీ అన్న జనసేన , టీడీపీ నేతలు..ఇప్పుడు 10 నుంచి 20 వేలు మెజార్టీ వస్తుందని చెప్పడం సంచలనంగా మారింది. బూత్‌ల వారిగా ఓట్ల లెక్కలు చూసిన తర్వాత పవన్ గెలిస్తే చాలు అనే అభిప్రాయానికి నేతలు వచ్చినట్టు సమాచారం అందుతోంది.



అధికార వైసీపీ నుంచి వంగా గీత బరిలో ఉండటంతో ఓట్లలో భారీగా చీలికలు వచ్చినట్టుగా తెలుస్తోంది. పిఠాపురంలో ఆమె ఒకసారి ఎమ్మెల్యేగా పని చేసి ఉండటం, స్థానికురాలు కావడం వంగా గీతకు కలిసి వచ్చినట్టుగా లెక్కలు చెబుతున్నాయి. పిఠాపురంలో మొత్తం తొంబై వేల దాకా కాపులు ఉంటే యూత్ ఓట్లు అన్నీ దాదాపుగా పవన్‌కే పడినట్లు తెలుస్తోంది. ఇక మధ్య వయస్సు , మహిళల ఓట్లు మాత్రం కచ్చితంగా వంగా గీతకే మద్దతు నిలిచినట్టు తెలుస్తోంది. ఇలా కాపుల ఓట్లలో వయోభేదంతో పెద్ద చీలిక వస్తోంది. మిగిలిన కులాలలో ఎస్సీలు, బీసీలు మైనారిటీలలో మాత్రం అధిక శాతం ఓట్లు తమకే పడతాయని వైసీపీ లెక్కలు వేసుకుంటోంది. నియోజకవర్గంలో మొత్తం రెండు లక్షల 32 వేల ఓట్లలో లక్షా ఎనభై వేలు ఓట్లు ఉండగా,కచ్చితంగా లక్షపైన ఓట్లు గీతకు వస్తాయని వైసీపీ బల్ల గుద్ది చెబుతోంది. పైకి జనసేన కనిపిస్తున్నప్పటికి గ్రౌండ్ లేవల్ మాత్రం దానికి విరుద్ధంగా ఉన్నట్టు కనిపిస్తోంది.

# హేమంత్‌కు బెయిలిస్తే.. అందరూ అడుగుతారు: సుప్రీంకు తెలిపిన ఈడీ

దిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసుకోవడానికి వీలుగా మధ్యంతర బెయిల్ కోరుతూ ఝార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ దాఖలు చేసిన పిటిషన్‌ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోమవారం తీవ్రంగా వ్యతిరేకించింది. తనపై దాఖలైన నగదు అక్రమ చలామణీ కేసులో దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా ఆయన చెడగొట్టేందుకు ప్రయత్నించొచ్చని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ మేరకు హేమంత్ సోరెన్ మధ్యంతర బెయిల్ అభ్యర్థనపై ప్రమాణపత్రం దాఖలు చేసింది. సాధారణ పౌరుడికి మించి ఏ రాజకీయ నాయకుడు 'ప్రత్యేక హోదా'ను ఆశించలేరని పేర్కొంది. ఎన్నికల్లో ప్రచారం కోసమంటూ సోరెన్‌కు మధ్యంతర బెయిలు మంజూరు చేస్తే తమనూ ఇలాగే 'ప్రత్యేక తరగతి'గా పరిగణించాలంటూ జైళ్లలో ఉన్న అందరూ రాజకీయ నాయకులు కోరే ప్రమాదం ఉందని తెలిపింది. దేశంలో ఏడాది పొడవునా ఏదో ఒక రకమైన ఎన్నికలు జరుగుతాయని, ఒకవేళ సోరెన్ 'ప్రత్యేక తరగతి' అభ్యర్థనను అంగీకరిస్తే.. ఏ ఒక్క రాజకీయ నాయకుడినీ అరెస్టు చేయలేమని, జుడిషియల్ కస్టడీలో ఉంచలేమని ఈ సందర్భంగా ఈడీ



స్పష్టంచేసింది. హేమంత్ సోరెన్ అరెస్టును ఝార?ండ్ హైకోర్టు సమర్థించిందని, ఆయన సాధారణ బెయిల్ పిటిషన్‌ను విచారణ న్యాయస్థానం మే 13న కొట్టివేసిందని గుర్తు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారించనుంది. భూ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్‌ను జనవరి 31న ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆయన జైలులో ఉన్నారు.

# జనన, మరణ నమోదుకు కొత్త పోర్టల్




అమరావతి : జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించి గతేడాది అక్టోబరు ఒకటి నుంచి అమల్లోకి వచ్చిన సరికొత్త విధానంపై ప్రజల్లో పెద్దయెత్తున అవగాహన కల్పించాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు ఆదేశించారు. పునరుద్ధరించిన సిఆర్‌ఎస్ పోర్టల్‌పై అవగాహన కల్పించేందుకు వైద్యశాఖాధికారులకు, జనన, మరణ రిజిస్ట్రార్ అధికారులకు విజయవాడలో సోమవారం రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్‌టి కృష్ణబాబు ప్రసంగిస్తూ.. గతంలో ఉన్న సిఆర్‌ఎస్ పోర్టల్‌లో అదనంగా పలు మార్పులను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా చేసిందన్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రాంతీయ భాషల్లో ఆన్‌లైన్‌లో రిపోర్టు చేసుకునే వెసులుబాటు, ఆన్‌లైన్‌లో రుసుము చెల్లింపు, ఇ-మెయిల్స్‌కు ధ్రువపత్రాలను పంపించే వెసులుబాటు, తదితర అంశాలు పోర్టల్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 43 వేల మంది ఆశా వర్కర్లు, 13 వేల ఎఎన్‌ఎంలు, పదివేల మంది సిహెచ్‌ఒలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయి, ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. విద్యా సంస్థల్లో చేరేందుకు, డ్రైవింగ్ లైసెన్స్‌కు, ఓటర్‌గా నమోదయ్యేందుకు, వివాహాల నమోదుకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ నియామకాలకు, పాస్‌పోర్టు, ఆధార్ కార్డు జారీకి ఈ సరికొత్త జనన ధ్రువపత్రం ఉపయోగపడుతుందని వివరించారు. ఈ ధ్రువీకరణ పత్రాల జారీలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను మరింత పటిష్టపర్చాలన్నారు. డిజిటల్ సర్టిఫికెట్‌ను ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ కమిషనరు ఎస్ వెంకటేశ్వర్, డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# అరకు పర్యటకానికి కొత్తరూపు

అరకులోయ : ఆంధ్రాఊటీ అరకులోయలో ఐదు యూనిట్ల పరిధిలోని పర్యటకశాఖ అతిథిగృహాల మరమ్మతులకు అధికారులు చర్యలు చేపట్టారు. టైడాలో రూ. 4 కోట్లు, అనంతగిరిలో రూ. 6 కోట్లు, అరకులోయలోని మయూరి హిల్‌రిసార్ట్స్, పున్నమి వేలీ రిసార్ట్స్‌లకు రూ. 12 కోట్లు కేటాయించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఆయా పనులకు టెండర్ పూర్తయ్యింది. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. టైడాలో పాడైన కాటేజీల స్థానంలో కొత్త కాటేజీలు, స్విమ్మింగ్‌ఫూల్, అనంతగిరిలోనూ స్విమ్మింగ్‌ఫూల్, అతిథిగృహాల మరమ్మతులు, అరకులోయలోని అమీబా కాటేజీలు, గిరిజన కళా గ్రామంలోని గదులు, మయూరి హిల్ రిసార్ట్స్, పున్నమి వేలీ రిసార్ట్స్ గదులకు మరమ్మతులు చేపడుతున్నారు. ఇంటీరియల్ సామగ్రిని సైతం నూతనంగా ఏర్పాటు చేస్తున్నారు. బొర్రాగుహల వద్ద దుకాణ సముదాయాలను బాగు చేయనున్నారు. బ్యాంకు



రుణంతో ఈ పనులు చేపడుతున్నామని పర్యటక శాఖ ఈఈ రమణ తెలిపారు. అరకులోయ ప్రాంతాన్ని సందర్శించే అన్నివర్గాల వారికి గదులు అందుబాటులో ఉండేలా పనులు చేపట్టామన్నారు.

# అన్నవరం రైల్వే స్టేషన్ లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన ప్రయాణికులు




అన్నవరం: అన్నవరం రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్‌లో సోమవారం సాంకేతిక సమస్య తలెత్తి అందులో పలువురు ప్రయాణికులు ఇరుక్కుపోయారు. విజయవాడకు చెందిన సుమారు ఏడుగురు భక్తులు సత్యదేవుని దర్శనానికి వచ్చారు. వీరంతా మధ్యాహ్నం 12 గంటల సమయంలో తిరుగు ప్రయాణమయ్యారు. రైలు ఎక్కేందుకు మూడో నంబరు ప్లాట్‌ఫాం నుంచి లిఫ్ట్‌లో పై వంతెనకు వెళ్తున్న సమయంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ప్రయాణికులు కేకలు వేశారు. లిఫ్ట్ ఎంతకీ తెరుచుకోక పోవడంతో ఆందోళన చెందారు. దీంతో రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. జీఆర్పీ, రైల్వే విద్యుత్తు విభాగ అధికారులు లిఫ్ట్ పై భాగంలో ఉన్న రంధ్రం తెరచి, నిచ్చెన వేసి ప్రయాణికులను బయటకు తీశారు. సుమారు గంటన్నర పాటు ప్రయాణికులు లిఫ్ట్‌లో ఉన్నట్లు సమాచారం. విషయాన్ని రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా.. కొద్దిసేపు మాత్రమే లిఫ్ట్ నిలిచిపోయిందని, ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చామన్నారు. నిర్వహణ సరిగాలేక, తరచూ విద్యుత్తు అంతరాయం, ఇతర సాంకేతిక సమస్యలతో లిఫ్ట్‌లో ఇబ్బందులు తలెత్తుతున్నా పూర్తిస్థాయిలో అధికారులు దృష్టి సారించకపోవడంపై పలువురు ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎట్టిపరిస్థితుల్లోనూ భారత భద్రతకు ముప్పును అనుమతించబోం: శ్రీలంక

కొలంబో: భారత భద్రతకు ముప్పు తలపెట్టే చర్యలను తాము అనుమతించబోమని శ్రీలంక విదేశాంగ మంత్రి అలీ సబ్రీ అన్నారు. పొరుగు దేశంగా అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. భారత భద్రత ప్రయోజనాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. శ్రీలంక తీరాలకు చైనా పరిశోధక నౌక చేరడంపై భారత్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలపైనా సబ్రీ స్పందించారు. తాము ఇతర దేశాలతో చాలా పారదర్శకంగా పనిచేస్తామని.. పొరుగు వారికి నష్టం కలిగించే చర్యలకు ఏమాత్రం ఆమోదం తెలపబోమని స్పష్టం చేశారు. భారత్ ఇతర దేశాలతో సంబంధాలు కొనసాగిస్తున్నట్లుగానే.. తమ విధానం కూడా ఉంటుందని వివరించారు. కానీ, ఇతరులకు హాని తలపెట్టే నిర్ణయాలను మాత్రం తీసుకోబోమని పేర్కొన్నారు. భారత్‌లో ఎన్నికలను ప్రజాస్వామ్య వేడుకగా అభివర్ణించిన సబ్రీ.. ఫలితాలపై స్పందించబోమని తెలిపారు. భారత ప్రజలు తెలివైనవారని.. ఎవరిని ఎన్నుకోవాలో వారికి తెలుసని వ్యాఖ్యానించారు. అంతర్గత అంశమైన ఎన్నికలపై అంతకు మించి తాము ఎలాంటి వ్యాఖ్యలు చేయదల్చుకోలేదన్నారు. ఎన్నికల ఫలితంతో సంబంధం లేకుండా భారత్‌తో తమ బంధం కొనసాగుతుందని తెలిపారు. చైనాకు చెందిన ఓ గూఢచార నౌక గత ఏడాది శ్రీలంక హంబన్‌టోట నౌకాశ్రయంలో కొన్ని రోజుల పాటు ఆగింది. దానికి పొరుగు దేశాల నావికాదళ కార్యకలాపాలపై నిఘా వేసే సామర్థ్యం ఉన్నట్లు భారత్ గుర్తించింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తమ భద్రతకు హాని కలిగించే ఏ విషయంలోనైనా తాము జోక్యం చేసుకుంటామని ఇరు దేశాలకు తేల్చి చెప్పింది.

# యాదాద్రిలో ప్రారంభమైన ఉత్సవాలు.. ఇకనుంచి వారికి ఫ్రీ దర్శనం..

హైదరాబాద్ : తెలంగాణలో ప్రముఖ్య పుణ్యక్షేత్రంగా పేరుగాంచింది యాదాద్రి శ్రీలక్ష్మినరసింహాస్వామి ఆలయం. ఈ ఆలయంలో ఈ నెల 20వ తేదినుంచి స్వామివారి జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అయితే, యాదాద్రి గుట్టపైకి వెళ్లేవారికి ఆలయ అధికారులు ఓ శుభవార్తను అందించారు. ఇకనుంచి ఆలయ దర్శనానికి విచ్చేసే దివ్యాంగులు, వృద్ధులకు నేరుగా, ఉచితంగా లక్ష్మీ నరసింహ స్వామిని దర్శనం చేసుకునే అవకాశాన్ని ఆలయ అధికారులు కల్పించారు. ఈ మేరకు ఆలయ ఈవో భాస్కర్ రావు సంబంధిత విభాగానికి ఉత్తర్వులు కూడా జారీ చేశారు. యాదాద్రి ఆలయంలో ప్రతిరోజూ ఉదయం 7:30 నుంచి 8:30 గంటల వరకు, 10 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, రాత్రి 8:30 నుంచి 9 గంటల మధ్య తూర్పు గోపురం నుంచి భక్తులను నేరుగా ఆలయంలోకి అనుమతించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. నరసింహాస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక జయంతి మహోత్సవాలు సోమవారం (మే 20) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వస్తివాచనం, సాయంత్రం అంకురార్పణ పర్వాలతో ఉత్సవాలకు వేదపండితులు, యాజ్ఞికులు శ్రీకారం చుట్టారు. ఇక, ఈ వేడుకల్లో యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి తిరుమల స్వామివారైన శ్రీవెంకటేశ్వరస్వామి రూపంలో ఉదయం గరుడ వాహనంపై భక్తులకు దర్శనమివ్వగా, రాత్రివేళ పరవాసుదేవుడిగా కనిపించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ మహాముఖ మండపంలో లక్ష కుంకుమార్చన కైంకర్యాన్ని వేద, మంత్ర పఠనాల మధ్య శాస్త్రోక్తంగా చేపట్టారు. స్వామివారి జయంతి వేడుకల్ని యాదాద్రి ఆలయానికి అనుబంధంగా ఉన్న పాతగుట్టలో నిర్వహించారు.

# ఏపీలో పోలింగ్ ను మించిన కౌంటింగ్ టెన్షన్..! ఇంటెల్ రిపోర్ట్స్ తో అలర్ట్..!

అమరావతి : ఏపీలో ఈసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో పోలింగ్ జరిగింది. పోలింగ్ రోజు ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓట్లేశారు. ప్రధాన పార్టీలు పోలింగ్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఏకంగా 82 శాతం పోలింగ్ నమోదైంది. ఇదే ఇప్పుడు ఆయా పార్టీలను టెన్షన్ పెడుతోంది. పోలింగ్ సరళి మాకు అనుకూలమంటే మాకు అనుకూలమంటూ పైకి చెప్పుకుంటున్న నేతలకు లోలోపల మాత్రం ఫలితాలపై టెన్షన్ పెరుగుతోంది. అదే సమయంలో రాష్ట్రంలో పోలింగ్ రోజు పలు చోట్ల చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలు, వాటిపై ఈసీ తీసుకుంటున్న కఠిన చర్యలు, మరోవైపు నిఘా వర్గాల నివేదికలు నేతల్ని కలవరపెడుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో చోటు చేసుకున్న హింసపై తీవ్రంగా స్పందించిన ఈసీ పలువురు కీలక అధికారుల్ని సస్పెండ్ చేయడంతో పాటు బదిలీ వేటు కూడా వేసింది. అంతే కాదు సిట్ ఏర్పాటు చేసి విచారణ చేయిస్తోంది. ఈ నివేదిక కూడా ఇప్పటికే డీజీపీకి అందింది. అయితే ఇదంతా ఓ ఎత్తు.. ఇకపై జరిగేది మరో ఎత్తు అన్న అంచనాలు వెలువడుతున్నాయి. దీనికి కారణం నిఘా వర్గాల నుంచి వస్తున్న హెచ్చరికలే. ముఖ్యంగా కౌంటింగ్ కు ముందు నుంచే రాష్ట్రంలో పలు చోట్ల హింస ప్రజ్వరిల్లే ప్రమాదం పొంచి ఉందంటూ నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు అందుతున్నాయి. అందులోనూ పవన్ కల్యాణ్ పోటీ చేసిన పిఠాపురం వంటి చోట్ల



కూడా హింసకు అవకాశం ఉందంటూ అందిన నిఘా అలర్ట్స్ రాష్ట్రంలో పోలీసుల్ని సైతం కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దీంతో కౌంటింగ్ పై టెన్షన్ మరింత పెరుగుతోంది. ఇప్పటికే కౌంటింగ్ లో పలు జాగ్రత్తలు తీసుకుంటున్న పార్టీలు... ఎక్కడైనా తేడా వస్తే మాత్రం రెచ్చిపోయేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. కౌంటింగ్ లో అక్రమాలు జరిగితే ఎదుర్కొంటామని, ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే రాజకీయ పార్టీలు ఏ స్థాయిలో అలర్ట్ గా ఉన్నాయో అర్థమవుతోంది. ఇవన్నీ చూస్తుంటే ఈసారి కసిగా జరిగిన పోలింగ్ రేపు ఏదైనా ఫలితాల్లో తేడా వస్తే హింసకు కూడా కారణమవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# పూరీ జగన్నాథుడు ప్రధాని మోదీకి భక్తుడట..!



న్యూఢిల్లీ : దేశంలో సార్వత్రిక ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. ఈ నెల 25వ తేదీన ఆరో విడత పోలింగ్ జరుగనుంది. ఇప్పటివరకు అయిదు విడతల్లో పోలింగ్ ముగిసింది. ఏపీ అసెంబ్లీ సహా మొత్తం 10 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటింగ్ ప్రక్రియ ఈ నెల 13వ తేదీన పూర్తయింది. ఆరో విడత పోలింగ్ కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ దశలో ఎనిమిది రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో 58 లోక్‌సభ స్థానాలకు 26వ తేదీన పోలింగ్ జరుగనుంది. బిహార్- 8, ఢిల్లీ- 6, హర్యానా-10, బిహార్- 5, జమ్మూ కాశ్మీర్- 1, ఒడిశా- 6, ఉత్తరప్రదేశ్- 14, పశ్చిమ బెంగాల్- 8, జార?ండ్-4 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ షెడ్యూల్ అయిందా రోజున. ఆరో విడత ఎన్నికల్లో పైచేయి సాధించడానికి అన్ని పార్టీలు వ్యూహ, ప్రతివ్యూహాలను రూపొందించుకుంటోన్నాయి. ఎత్తులు పైఎత్తులు వేస్తోన్నాయి. ముమ్మరంగా ప్రచారాన్ని సాగిస్తోన్నాయి. ఇంకో రెండు రోజుల్లో ఎన్నికల ప్రచారానికి తెర పడనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, మల్లికార్జున ఖర్గే.. రోడ్ షోలతో హోరెత్తిస్తోన్నారు. ఈ పరిస్థితుల మధ్య భారతీయ జనతా పార్టీని తీవ్ర ఇక్కట్లలోకి నెట్టారు ఆ పార్టీ సీనియర్ నాయకుడు సంబిత్ పాత్రా. ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతోన్నాయి. తాను చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేస్తోన్నప్పటికీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఒడిశాలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం పూరీలో వెలిసిన జగన్నాథుడు ప్రధాని మోదీ భక్తుడంటూ సంబిత్ పాత్రా చెప్పారు. పూరీలో మోదీ నిర్వహించిన రోడ్ షో గురించి మీడియాతో మాట్లాడుతున్న సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పూరీ రోడ్ షో దిగ్విజయంగా ముగిసిందని, సాక్షాత్తూ జగన్నాథుడు.. మోదీకి భక్తుడిలా మారిపోయాడని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల కలకలం రేపాయి. బిజూ జనతాదళ్ అధినేత, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్.. ఈ వ్యాఖ్యలను తప్పుపట్టారు. జగన్నాథుడు ఒక మానవ మాత్రుడికి భక్తుడిగా అభివర్ణించడం పట్ల మండిపడ్డారు. కోట్లాదిమంది హిందువులు, ప్రపంచవ్యాప్తంగా నివసిస్తోన్న ఒడిశా ప్రజల మనోభావాలను సంబిత్ పాత్రా అవమానించారంటూ విమర్శించారు. పూరీ జగన్నాథుడు- హిందువులు, హైందవం, ఒడిశా అస్తిత్వానికి ప్రతీక అని గుర్తు చేశారు. తమ రాజకీయాల కోసం భగవంతుడిని సైతం వాడుకోవడం బీజేపీ నాయకులకు కొత్తేమీ కాదని నవీన్ పట్నాయక్ ధ్వజమెత్తారు. దేవుళ్లు, మతాలను అడ్డుగా పెట్టుకుని రాజకీయాలు చేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. అటు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధినేత రాహుల్ గాంధీ, కేరళ కాంగ్రెస్ నాయకులు కూడా సంబిత్ పాత్ర చేసిన వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు. భగవంతుడిని సైతం మించిపోయేలా బీజేపీ నాయకులు వ్యవహరిస్తోన్నారని, దేవుళ్లను లెక్క చేయట్లేదని పేర్కొన్నారు.

# విజయవాడ రైలు ప్రయాణికులకు అలర్ట్.. పలు రైళ్లు రద్దు!

అమరావతి : ఏపీలోని రైలు ప్రయాణికులకు అలర్ట్.. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. డివిజన్ పరిధిలోని నిర్వహణ పనుల కారణంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 07977/07978 నెంబర్‌గల విజయవాడ-బిట్రగుంట మధ్య నడిచే రైళ్లను ఈ నెల 27 నుంచి జూన్ 23 వరకు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు 17237/17238 అనే నెంబర్‌గల బిట్రగుంట-చెన్నై సెంట్రల్ రైళ్లను మే 27 నుంచి 31 వరకు, తిరిగి జూన్ 3 నుంచి 7 వరకు, జూన్ 10 నుంచి 14 వరకు, జూన్ 17 నుంచి జూన్ 21 వరకు రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో ట్రాక్‌కు సంబంధించి నిర్వహణ పనులు ఉండటంతో పలు రైళ్లను రద్దు చేయగా.. మరికొన్నింటిని దారి మళ్లిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. 17243/17244 అనే నెంబర్‌గల గుంటూరు-రాయగడ ట్రైన్స్ మే 27 నుంచి జూన్ 24 వరకు రద్దు చేయడం జరిగింది. అలాగే 17267/17268 అనే నెంబర్‌గల కాకినాడ పోర్ట్, విశాఖపట్నం మధ్య నడిచే ట్రైన్స్ కూడా రద్దయ్యాయి. 07896 అనే నెంబర్‌గల మచిలీపట్నం-విజయవాడ ట్రైన్, 07769 అనే నెంబర్‌గల విజయవాడ-మచిలీపట్నం ట్రైన్, విజయవాడ-మచిలీపట్నం (07866), మచిలీపట్నం-విజయవాడ (07770), మచిలీపట్నం-విజయవాడ (07870), విజయవాడ-నర్సపూర్ (07861), నర్సపూర్-విజయవాడ (07863), విజయవాడ-భీమవరం జంక్షన్ (07283) రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ రైళ్లు విజయవాడ, రామవరప్పాడు మధ్య ఈనెల 27వ తేదీ నుంచి జూన్ 23 వరకు రద్దయ్యాయి.

**మరికొన్ని రైళ్లు దారి మళ్లింపు..**




వీటితోపాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. వయా విజయవాడ, గుడివాడ, భీమవరం, నిడదవోలు మీదుగా వెళ్లే రైళ్లను దారి మళ్లించినట్లు వివరించారు. 22643 అనే నెంబర్‌గల ఎర్నాకులం-పాట్నా ట్రైన్స్‌ను మే 27, జూన్ 3, 10, 17న దారి మళ్లించినట్లు తెలిపారు. భావనగర్-కాకినాడ పోర్ట్ (12756) ట్రైన్‌నున జూన్ 1, 8, 15, 22 తేదీల్లో దారి మళ్లించారు. 12509 అనే నెంబర్‌గలబెంగళూరు-గౌహతి ట్రైన్ మే 29, 31, జూన్ 5, 7, 12, 14, 19, 21 తేదీల్లో దారి మళ్లించారు. 13351 అనే నెంబర్‌గల ధన్‌బాద్-అల్లపూజ ట్రైన్ మే 27 నుంచి జూన్ 23 వరకు దారి మళ్లించడం జరిగింది. 11019 అనే నెంబర్‌గల చత్రపతి శివాజీ టెర్మినస్-భువనేశ్వర్ ట్రైన్ మే 27, 29, 31 తేదీలతో పాటు జూన్ 1, 3, 5, 7, 8, 10, 12, 14, 15 తేదీల్లో దారి మళ్లించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# Rishi Sunak apologises for UK's historic infected blood scandal

London: British Prime Minister Rishi Sunak on Monday apologised after Britain's state-funded National Health Service (NHS) was accused of cover up in an infected blood scandal dating back to the 1970s in a public inquiry report submitted to the government.Speaking in the House of Commons hours after inquiry chair Sir Brian Langstaff delivered his scathing verdict on the issue, the British Indian leader said it was a "day of shame for the British state" after a catalogue of failures and attitude of denial documented in the inquiry.The scandal involves over 30,000 people being infected with life-threatening viruses such as HIV and Hepatitis C while they were under NHS care between the 1970s and 1990s, with over 3,000 having died."I find it almost impossible to comprehend how it would have felt...I want to make a whole-hearted and unequivocal apology," said Sunak, addressing the victims and their families, some of whom were in Parliament."On behalf of this and every government stretching back to the 1970s, I am truly sorry," he added, confirming compensation to all 'whatever it costs'.The scandal involves infected batches of Factor VIII, an essential blood clotting protein which haemophiliacs do not produce naturally, imported from the US and used widely to treat patients at the time. They were infected as donated blood was not tested for HIV/AIDS until 1986 and Hepatitis C until 1991 in the UK."The scale of what happened is horrifying. The most accurate estimate is that more than 3,000 deaths are attributable to infected blood, blood products and tissue," notes Langstaff in his report following a five-year investigation."Standing back, and viewing the response of the NHS and of government, the answer to the question 'was there a cover up?' is that there has been. Not in the sense of a handful of people plotting in an orchestrated conspiracy to mislead, but in a way that was more subtle, more pervasive and more chilling in its implications. To save face and to save expense, there has been a hiding of much of the truth," he said.The 2,527-page and seven-volume document goes on to detail the enormous scale of the scandal and also makes a series of recommendations, including a speedy compensation scheme for those directly affected and who lost loved ones as a result. The report also calls upon the NHS to ensure anyone who received a blood transfusion before 1996 is urgently tested for Hepatitis C. New patients at any medical practice should also be asked if they had a transfusion before that time.The report also picks apart the approach to the scandal under the Margaret Thatcher led Conservative Party government, which insisted that people were given "the best treatment available" at the time."The reality is that this use of this blanket line to take - sometimes applied to the position of people with bleeding disorders, sometimes to all those infected with Hepatitis C from blood or blood products - was inappropriate. It was wrong and its use was unacceptable. It became a mantra and was never questioned," it notes."An apology should not only give some detail as to what is being apologised for, but to be understood by those to whom it is addressed as sincere and meaningful, it should lead to action. Compensation is part of this," it adds.Two sets of people were caught up in this historic health scandal of contaminated blood - people with haemophilia and similar blood clotting disorders who received a new treatment at the time to replace the missing clotting agents made from donated human blood plasma and a second group who had a blood transfusion after childbirth, accidents or during medical treatment.Ministers from the Sunak-led government have promised to address the issue of final compensation once the inquiry's report is published, the total cost for which is likely to run into billions of pounds.

# BJP Sends Show-Cause Notice To MP Jayant Sinha

